## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 89 శుక్రవారం, జూన్ 28, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2


## నీట్ పేపర్ లీకేజీ నిందితులను కఠినంగా శిక్షిస్తాం: ద్రౌపదీ ముర్ము



- ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగంలో నీట్ లీకేజీపై స్పందన
- పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టీకరణ
- ఈ విషయంలో ప్రభుత్వం న్యాయమైన విచారణకు కట్టుబడి ఉందన్న రాష్ట్రపతి
- పరీక్షల ప్రక్రియను మరింత సమర్థంగా నిర్వహిస్తామని వెల్లడి

2లో



## ఢిల్లీ ఎయిమ్స్‌లో చేరిన మాజీ ఉప ప్రధాని ఎల్‌కే అద్వానీ

2లో

- వృద్ధాప్య సమస్యలతో చేరిక
- ఆరోగ్యం బాగానే ఉందని తెలిపిన కుటుంబ సభ్యులు
- వృద్ధాప్య సమస్యల నిపుణుల పర్యవేక్షణలో ఉన్న బీజేపీ కురువృద్ధుడు

## కొంతమంది వెళ్లిపోయినంత మాత్రాన పార్టీకి వచ్చే నష్టమేమీ లేదు: కేసీఆర్



- తెలంగాణ సాధించిన ఘనత కంటే తనకు సీఎం పదవి పెద్ద విషయమేమీ కాదని వ్యాఖ్య
- సాగునీరు, తాగునీరు, కరెంట్ వంటి ఎన్నో వసతులు కల్పించుకున్నామన్న కేసీఆర్
- కాంగ్రెస్ ఇచ్చిన అలవిగాని హామీలను నమ్మి ప్రజలు అనూహ్యంగా మోసపోయారన్న కేసీఆర్

2లో



## ఫిరాయింపులకు పునాది వేసిందెవరు?

### కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

న్యూఢిల్లీ : ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూలదోయాలనే భావదారిద్ర్యంలో కేసీఆర్ ఉన్నారని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర తాజా రాజకీయాలపై ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన గురువారం మధ్యాహ్నం మీడియాతో మాట్లాడారు. "మాజీ సీఎం కేసీఆర్‌కు సిగ్గుండాలి. అసెంబ్లీకి రమ్మంటే రాడు. రాష్ట్ర అవతరణ వేడుకలకు ఆహ్వానించినా రాడు. తన కుటుంబానికే అన్ని కావాలనే స్వార్థంలో ఉన్నారు. 64 సీట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం మాది. ఆది కేసీఆర్ కుప్పకూలిపోతుందని కేసీఆర్ అన్నారు. కేసీఆర్ బీజేపీతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోయాలని అనుకోలేదా?. కాంగ్రెస్‌ను ఓడించాలనే బీఆర్ఎస్ ఓట్లను బీజేపీకి బదిలీ చేయించారు. సిరిసిల్ల, సిద్దిపేటలో బీజేపీకి అన్ని ఓట్లు పడ్డాయంటే అర్థమేంటి?. పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే

(మిగతా 2వ పేజీలో)

# రామోజీరావుకు 'భారతరత్న' సాధించడం మనందరి బాధ్యత

### ::: సీఎం చంద్రబాబు



- విజయవాడలో రామోజీరావు సంస్మరణ సభ
- ఈనాడు పత్రిక ద్వారా రామోజీరావు సమాజహితం కోసం పాటుపడ్డారు: చంద్రబాబు
- జీవితాంతం విలువలకు కట్టుబడి బతికారని వెల్లడి
- ఎవరూ తన వద్దకు రావాలని కోరుకోరని స్పష్టీకరణ
- ఎన్ని కష్టాలు వచ్చినా రాజీ పడే వ్యక్తి కాదని వ్యాఖ్యలు

విజయవాడలో ఏర్పాటు చేసిన రామోజీరావు సంస్మరణ సభలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. రామోజీరావు ఈనాడు పత్రిక ద్వారా సమాజ హితం కోసం పాటుపడ్డారని తెలిపారు. జిల్లా ఎడిషన్లు తీసుకువచ్చి ఎక్కడికక్కడ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని పేర్కొన్నారు. నటులు, జర్నలిస్టులు, కళాకారులకు జీవితం ఇచ్చారని కొనియాడారు. ఒక రంగానికే పరిమితం కాకుండా... పాత్రికేయ, సినీ, ఆహార రంగాల్లో ప్రవేశించి, ప్రతి రంగంలోనూ తనదైన ముద్రను

(మిగతా 2వ పేజీలో)



## రోడ్లు బాగుంటేనే టోల్ వసూలు చేయాలి.. లేదంటే వ్యతిరేకత తప్పదు

### ::: కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

రోడ్లు బాగున్నా, బాగాలేకున్నా టోల్ వసూలు చేస్తుండడంపై కేంద్ర రహదారులు, రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. రోడ్లు బాగాలేకుండా టోల్ వసూలు చేయడం మానుకోవాలని హైవే సంస్థలకు సూచించారు. నాణ్యమైన సేవలు అందించనప్పుడు టోల్ వసూలు చేయవద్దని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 5 వేల కిలోమీటర్లకుపైగా రోడ్లకు ఉపగ్రహ ఆధారిత టోలింగ్‌ను అమలు చేయడంపై నిన్న నిర్వహించిన గ్లోబల్ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. మన ప్రయోజనాల కోసం యూజర్ల నుంచి డబ్బులు వసూలు చేసేందుకు ఆత్రుతగా ఉంటున్నామని గడ్కరీ విమర్శించారు. నాణ్యమైన రోడ్లు అందించినప్పుడు మాత్రమే టోల్ వసూలు చేయాలని సూచించారు. బురద, గుంతలతో నిండిన రోడ్లకు కూడా చార్జీలు వసూలు చేస్తే ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుందని పేర్కొన్నారు.

# 1న ఇంటి వద్దే పింఛన్ల పంపిణీ



- ఒక్కరోజులోనే పంపిణీకి ఏర్పాట్లు: సీఎస్
- సీఎస్ నీరబ్ సర్వీస్ పొడిగింపు.. 6 నెలల పొడిగింపునకు కేంద్ర అనుమతి
- 1న ఇంటి వద్దే.. ఒక్కరోజులోనే పంపిణీకి ఏర్పాట్లు సీఎస్ నీరబ్ కుమార్

2లో

# తెలంగాణ కాంగ్రెస్ పగ్గాలు ఎవరికి?

- పరిశీలనలో పలువురు నేతల పేర్లు
- బీసీ కోటాలో మహేశ్ కుమార్ గౌడ్
- ఎస్టీ కోటాలో తెరపైకి బలరాం నాయక్
- ఎస్సీ కోటానూ పరిగణలోకి తీసుకుంటే భట్టి విక్రమార్క, సంపత్
- సీఎం సహా.. ముఖ్య నేతలంతా ఢిల్లీలోనే

2లో



# ఫిరాయింపులకు పునాది వేసిందెవరు?



నైతికత కేసీఆర్‌కు లేదు. ఎంతో మంది ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను బీఆర్ఎస్‌లో చేర్చుకున్న విషయం ఆయనకు గుర్తులేదా? ఫిరాయింపులకు పునాది వేసింది బీఆర్ఎస్. అమరవీరుల స్తూపం దగ్గర కేసీఆర్ ముక్కును నేలకు రాయాలి. ఇన్నాళ్లూ ఎమ్మెల్యేలను దగ్గరకు రానివ్వని కేసీఆర్ ఇప్పుడు ఫామ్‌హౌస్ తలుపులు తెరిచారు. మొన్నటిదాకా ఎమ్మెల్యేలను కలవడానికి ఇష్టపడని కేసీఆర్.. ఇవాళ ఇంటికి పిలిచి భోజనం పెడుతున్నారు విద్యుత్ కొనుగోళ్లపై విచారణ కోరింది బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి. విచారణ కమిషన్ కేసీఆర్‌కు లేఖ రాయగానే విచారణ 'ఎందుకు?' అని ప్రశ్నిస్తున్నారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌తో ఎలాంటి సమస్యలు లేవు. ఏమైనా ఉంటే పరిష్కరించుకోవడానికి సిద్ధంగా ఉన్నాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

### మంత్రి వర్గ విస్తరణపై చర్చించలేదు

అన్ని శాఖలకు సమర్ధవంతులైన మంత్రులున్నారు. ఎలాంటి శాఖ ఖాళీ లేదు. మంత్రి వర్గ విస్తరణపై అధిష్టానంతో ఎలాంటి చర్చా జరపలేదు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా పని చేసి.. మంత్రులను కొన్ని నెలలపాటు పెట్టుకోలేదు. మా కేబినెట్‌లో అన్ని శాఖలకు సమర్థవంతమైన మంత్రులు ఉన్నారు. విద్యాశాఖ నా దగ్గరే ఉంది. ఏమైనా లోపాలు ఉన్నాయా?. ఇప్పటివరకు ఎన్నో సమీక్షలు చేశాను.

### జీవన్‌రెడ్డి అలక ఎపిసోడ్ గురించి..

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసే ఎమ్మెల్యే సంజయ్ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ పరిణామంతో జీవన్‌రెడ్డి కాస్త మనస్తాపానికి లోనయ్యారు. పీసీసీ వైపు నుంచి కొంత సమన్వయ లోపం కనిపించింది. అందువల్లే ఈ గందరగోళ పరిస్థితి ఏర్పడింది. జీవన్‌రెడ్డి విషయంలో ఏమైనా జరిగితే బాగుండని గోతికాడ నక్కలు ఎదురు చూశాయి. కానీ, జీవన్‌రెడ్డికి కాంగ్రెస్‌పై ఆయనకున్న నిబద్ధతకు వాళ్లకు అర్థం కాదు. అధిష్టానం జీవన్‌రెడ్డి అనుభవం, నిబద్ధతను దృష్టిలో పెట్టుకుంది. జీవన్‌రెడ్డి గౌరవానికి భంగం కలగదని అధిష్టానం ఆహామీ ఇచ్చింది. జీవన్‌రెడ్డి అనుభవాన్ని వినియోగించుకుంటాం.

### తెలంగాణకు త్వరలో కొత్త పీసీసీ

కొత్త పీసీసీపై అధిష్టానంతో చర్చ జరిగింది. పీసీసీ చీఫ్ ను నియమించమని కోరా. ప్రస్తుతం నా పీసీసీ పదవి కాలం జులై 7వ తేదీతో ముగుస్తుంది. నా హయాంలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. పీసీసీ ఎంపిక విషయంలో తగిన న్యాయం జరగుతుందని భావిస్తున్నా.

### బీఆర్ఎస్‌కు ఛాన్స్ ఇవ్వలేదు

ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో రాష్ట్రాభివృద్దే మా ధ్యేయం. తెలంగాణ ప్రజలకు రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయబోతున్నాం. ఆనాడు సోనియా గాంధీ తెలంగాణ ఇస్తానని చెప్పి ఆ వాగ్దానాన్ని నెరవేర్చారు. రాష్ట్రంలో ఎలాంటి ఘటనలు జరగకుండా ఎన్నికలు పూర్తయ్యాయి. దానిపై విమర్శించడానికి బీఆర్ఎస్‌కు అవకాశం లేకుండా పోయింది. శాంతిభద్రతలను కాపాడుకుంటూ ముందుకు వెళ్తున్నాం. కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ప్రయత్నిస్తున్నాం. ఇందుకోసం త్వరలో ప్రధాని, కేంద్ర మంత్రుల్ని కలుస్తాం. పక్క రాష్ట్రంతో పునర్విభజన ప్రయోజనాల కోసం చర్చిస్తాం. ఇందుకోసం మంత్రివర్గ ఉపసంఘం వేస్తాం. తెలంగాణను రోల్ మోడల్ స్టేట్‌గా తీర్చి దిద్దుతాం. భేషజాలకు పోకుండా మా వంతు ప్రయత్నం మేం చేస్తున్నాం అని రేవంత్ అన్నారు.

# రామోజీరావుకు 'భారతరత్న' సాధించడం మనందరి బాధ్యత

వేయగలిగారని చంద్రబాబు వివరించారు. ప్రియా పచ్చళ్లను 150 దేశాలకు ఎగుమతి చేశారని వెల్లడించారు. రామోజీ ఫిలిం సిటీని అందంగా తీర్చిదిద్దారని, దేశంలోనే గొప్ప పర్యాటక ప్రదేశంగా మలిచారని పేర్కొన్నారు. కరోనా సంక్షోభ సమయంలో ప్రజలకు అండగా నిలిచిన వ్యక్తి రామోజీరావు అని కొనియాడారు.

### ప్రజాస్వామ్యానికి కష్టం వస్తే నేనున్నానంటూ ముందుకు వచ్చేవారు

రామోజీరావు నీతి, నిజాయతీ అనే విలువలకు కట్టుబడి బతికారు. ప్రజాస్వామ్యం అపహాస్యం అయినప్పుడల్లా... నేనున్నానంటూ ముందుకొచ్చి పోరాడారు. పదవులు ఉంటేనే ప్రజా సేవ చేస్తారని అనుకుంటాం. కానీ రామోజీరావు పదవులు లేకపోయినా ప్రజలకు సేవలు అందించారు. నాడు 1982లో ఎన్టీఆర్ పార్టీ పెట్టారు. కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయమే లేదు అని అందరూ అనుకుంటున్న సమయంలో పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చారంటే అందులో ప్రముఖ పాత్ర రామోజీరావుది. ఆ తర్వాత, ఆగస్టు సంక్షోభం వస్తే అప్పుడు కూడా ప్రజల కోసం రాజీలేని పోరాటం చేశారు. ఆయనను ఇబ్బంది పెట్టాలని మార్గదర్శిపై ఎన్నో కేసులు పెట్టారు. ఎన్నో విధాలుగా హింసించారు. ఆ సమయంలో రామోజీరావు ఒకటే మాటన్నారు. ఇవి నేను సంపాదించిన ఆస్తులు... నేను ప్రజల కోసం పోరాడుతున్నాను... అవసరమైతే ఆస్తులు పోయినా ఫర్వాలేదు కానీ, పోరాటం మాత్రం ఆపను... రాజీపడను అని స్పష్టం చేశారు. ఇలాంటి కేసులు ఉంటే చాలామందిమి భయపడిపోతాం... కానీ భయమన్నది తెలియని వ్యక్తి రామోజీరావు. 86 ఏళ్ల వయసులోనూ బెడ్ పై ఉండి కూడా ప్రజలకు న్యాయం జరగాలని ముందుకొచ్చిన వ్యక్తి రామోజీరావు.

### అమరావతి పేరు సూచించింది రామోజీనే!

నాడు నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాదులో సైబరాబాద్ పేరిట అభివృద్ధి చేశాను. సైబరాబాద్ అభివృద్ధిలో రామోజీరావు పాత్ర కూడా ఉంది. ఆయన సూచనలు కూడా తీసుకుని సైబరాబాద్ కు రూపకల్పన చేశాను. ఇక, రాష్ట్ర విభజన జరిగాక ఏపీ రాజధానికి ఏ పేరు పెట్టాలని నేను అనుకున్నప్పుడు ఆయన ఒక రీసెర్చ్ చేసి... మీరు ఏ పేరంటే ఆ పేరు పెడితే కరెక్ట్ కాదు... రాజధానికి అమరావతి అనే పేరు పెట్టండి అని సూచించడమే కాదు, ఆ పేరు ఎందుకు పెట్టాలో నాకు సోదాహరణంగా వివరించి చెప్పారు. ఆ విధంగా ఏపీ రాజధానికి అమరావతి అని పేరు పెట్టాక, ఆ పేరు ప్రపంచమంతా మార్మోగిపోయింది. ఆ నగరాన్ని ప్రజలు నూటికి నూరు శాతం ఆమోదించారు. అమరావతి గత ఐదేళ్లుగా ఇబ్బందులు పడింది... అయితే ఏ మాత్రం అనుమానం లేదు... రాబోయే రోజుల్లో అమరావతి దశ దిశ మారుతుంది... ఈ అమరావతి నగరం తెలుగుజాతి ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలుకుతుంది.

### నాకు ఇది కావాలని ఎవరినీ అడిగే వ్యక్తి కాదు

రామోజీరావు అందరికీ సూచనలు ఇస్తారు. ఆయన ఎవరినీ పిలవరు. ఎవరూ రావాలని కోరుకోరు... కానీ ఎవరైనా వస్తే తగిన గౌరవం ఇవ్వడం, నిజాయతీగా తనకు తోచిన అభిప్రాయాలను వెల్లడించడం ఆయనకు అలవాటు. కొన్ని దినపత్రికలు చూస్తుంటాం... తమకు అనుకూల పార్టీ కాకుండా వేరే పార్టీ వార్తలు వేయరు. కానీ రామోజీరావు ఏ పార్టీ అనేది పట్టించుకోకుండా వార్తలు వేస్తారు. వార్తల కవరేజిలో ఆయన తప్పు చేయడం నాకు తెలియదు. తన సొంత అభిప్రాయాలు ఏమైనా ఉంటే ఎడిటోరియల్ పేజీలో వెల్లడిస్తారే తప్ప, ఏదైనా తప్పు జరిగితే ఎండగడతారే తప్ప, అవతల వ్యక్తులు చెప్పిన విషయాలను కట్ చేసిన సందర్భాలు లేవు. నాతోనూ ఆయన నిబద్ధతతో వ్యవహరించారు. మీ వల్ల నా స్వేచ్ఛకు భంగం కలగకూడదు, నా వల్ల మీ స్వేచ్ఛకు భంగం కలిగించను... నేను మిమ్మల్ని ఏమీ అడగను, మీరు కూడా నా నుంచి ఏమీ కోరుకోవద్దు అని చెప్పి... 40 ఏళ్ల పాటు నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన వ్యక్తి రామోజీరావు.

### పనిచేస్తూనే చనిపోవాలని...!

పనిచేస్తూనే చనిపోవాలన్నది ఆయన కోరిక. చివరి వరకు ఆయన పనిచేస్తూనే ఉన్నారు. చనిపోవడం తథ్యం అని తెలిశాక, తన అంత్యక్రియలు ఎక్కడ చేయాలో కూడా చెప్పారు. ప్రజలకు స్ఫూర్తిగా నిలవాలన్న రామోజీరావు ఆకాంక్ష నెరవేరిందని భావిస్తున్నా. ఆయనకు తెలుగుభాష అంటే ఎనలేని అభిమానం, తెలుగుజాతి అంటే ఎనలేని ఆప్యాయత. తెలుగుజాతి బాగుండాలని, భారతదేశం బాగుండాలని, విలువలతో కూడిన సమాజం ఉండాలని నిరంతరం పరితపించిన వ్యక్తి రామోజీరావు. ఇప్పుడే రాజమౌళి కూడా ఒక మాట చెప్పారు. రామోజీరావు చేయాల్సిందంతా చేశారు.... ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలంటే మనమేం చేయాలి అన్నారు. ఏపీ, తెలంగాణలో ఉండే తెలుగువారందరికీ చెబుతున్నా... ఈ వ్యవస్థ చిరస్థాయిగా ఉండాల్సిన అవసరం ఉంది. ఈ ఘనతర వారసత్వాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉంది.

### ఎన్టీఆర్ తో పాటు రామోజీరావుకు కూడా భారతరత్న ఇవ్వాలి

రామోజీరావు స్థాపించిన వ్యవస్థ ఆయన కుటుంబానిదే కాదు, 10 కోట్ల తెలుగు ప్రజలది. ఆయన ప్రజల ఆస్తి. ఆయన స్థాపించిన వ్యవస్థలను భావితరాలకు అందించే బాధ్యతను కుటుంబ సభ్యులు తీసుకుంటే... మనందరం కలిసి ఆయన స్ఫూర్తి ఎల్లప్పుడూ తెలుగుజాతిలో ఉండేలా ఆలోచించాలి. ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని మనం ఎప్పటి నుంచో పోరాడుతున్నాం. అదేవిధంగా, రామోజీరావుకు కూడా భారతరత్న సాధించడం మనందరి బాధ్యత. ఒక్క ఎన్టీఆర్, మరోపక్క రామోజీరావు... ఇద్దరూ ఇద్దరే. అలాంటి మహానాయకులకు, యుగపురుషులకు మనం నివాళులు అర్పించడం అంటే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వామ్యం కావడమే.

### అమరావతిలో రామోజీరావు విజ్ఞాన కేంద్రం

అమరావతిలో రామోజీరావు పేరిట విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేస్తాం. ఢిల్లీలో ఉన్న విజ్ఞాన్ భవన్ తరహాలో... సమావేశాలు, పరిశోధనలు, అధ్యయనాలు, ప్రభుత్వ కార్యక్రమాలకు వేదికగా నిలిచే విధంగా రామోజీ విజ్ఞాన కేంద్రం తీర్చిదిద్దుతాం. ఒక రోడ్డుకు కూడా రామోజీరావు మార్గ్ అని నామకరణం చేస్తాం. రామోజీరావు మొదటిగా పేపరు పెట్టి ప్రస్థానం ప్రారంభించింది విశాఖలో. అందుకే విశాఖలో చిత్రనగరి అనే పేరు పెట్టి సినిమా షూటింగ్ ల కోసం అందుబాటులోకి తీసుకువస్తాం. దీనికి కూడా రామోజీరావు పేరు మీదే రామోజీరావు చిత్రనగరి అని పేరుపెడతాం.

### ఇది నాకు దక్కిన అదృష్టం

ఎందరో పుడతారు, ఎందరో చనిపోతారు... కానీ కొందరే చరిత్రలో నిలిచిపోతారు. అలాంటి మహనీయ వ్యక్తి రామోజీరావు... ఆయన సంస్మరణ సభ నిర్వహించడం నాకు దక్కిన అదృష్టంగా భావిస్తాను. నాడు ఎన్టీఆర్ చనిపోయినప్పుడు ఎన్టీఆర్ మెమోరియల్ కట్టాం... ఇప్పుడు రామోజీరావు మెమోరియల్ కోసం ఏం చేయాలో ప్రజలు సూచనలు, సలహాలు ఇవ్వాలి... దీనిపై రామోజీరావు కుటుంబ సభ్యులతో కూడా చర్చించి మెమోరియల్ నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## కొంతమంది వెళ్లిపోయినంత మాత్రాన పార్టీకి వచ్చే నష్టమేమీ లేదు: కేసీఆర్

కొంతమంది వెళ్లిపోయినంత మాత్రాన పార్టీకి వచ్చే నష్టమేమీ లేదని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ సీఎం కేసీఆర్ అన్నారు. తనను కలిసేందుకు ఎర్రవెల్లి నివాసానికి వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో పదవులను త్యాగం చేసిన చరిత్ర మనది అన్నారు. తెలంగాణ సాధించిన ఘనత కంటే తనకు ముఖ్యమంత్రి పదవి పెద్ద విషయమేమీ కాదన్నారు. తెలంగాణ సాధించేనాటికి సమైక్యపాలనలో మనది దిక్కు మొక్కులేని పరిస్థితి అన్నారు. సాగునీరు, తాగునీరు, కరెంట్ వంటి ఎన్నో వసతులు కల్పించుకున్నామన్నారు. కానీ ఇలాంటి కీలక సమయంలో వచ్చిన ఎన్నికల్లో ప్రజలు ఊహించని తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. కానీ పదేళ్ల తక్కువ కాలంలోనే తెలంగాణలో అద్భుతమైన ప్రగతిని సాధించుకున్నామన్నారు. కొన్నిసార్లు ఇలాంటి తమాషాలు జరుగుతుంటాయని... చరిత్రలోకి వెళ్తే అంతా అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అలవిగాని హామీలను నమ్మి ప్రజలు అనూహ్యంగా మోసపోయారని వ్యాఖ్యానించారు. పాలిచ్చే బర్రెను వదిలి ప్రజలు దున్నపోతును తెచ్చుకున్నట్లయిందన్నారు. కాంగ్రెస్ పాలనతో ప్రజలు కూడా బాధపడుతున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిన అనేక పథకాలు తమకు అందడం లేదని ప్రజలు కూడా ఆందోళన చెందుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కష్టపడి దరికి తెచ్చిన తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో దారి తప్పిందని మండిపడ్డారు. అయినప్పటికీ ఆందోళన అవసరం లేదన్నారు.

## 1న ఇంటి వద్దే పింఛన్ల పంపిణీ

అమరావతి, జూన్ 27: సామాజిక భద్రతా పింఛన్లను జూలై 1న పింఛనుదారుల ఇంటి వద్దే పంపిణీ చేయడానికి పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుంచి ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పింఛన్ల పంపిణీ విషయంలో అనుసరించాల్సిన విధి విధానాలను వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 65,18,496 మంది పింఛనుదారులకు రూ.4,399.89 కోట్లను గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో పింఛన్లు ఒక్కరోజులోనే పంపిణీ చేయించాలని సూచించారు. అనివార్య కారణాల వల్ల ఇంకా ఎవరన్నా మిగిలిపోయి ఉంటే రెండోరోజు కూడా పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. వృద్ధులు, వితంతువులు తదితర 11 ఉప విభాగాలకు చె ందినవారి పింఛను రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచిన నేపథ్యంలో 1వ తేదీన రూ.4 వేలతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన ఎరియర్స్ కలుపుకుని మొత్తం రూ.7వేలు పంపిణీ చేయాలని ఆదేశించారు. రెండో కేటగిరీలో పాక్షిక దివ్యాంగులకు రూ.3వేల నుంచి రూ.6వేలకు, మూడో కేటగిరీలోని పూర్తిస్థాయి దివ్యాంగులకు రూ.5 వేల నుంచి రూ.15 వేలకు, నాలుగో కేటగిరీలోని కిడ్నీ, తలసేమియా తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి రూ.5వేల నుంచి రూ.10వేలకు పింఛను సొమ్ము పెంచిన విధంగా పంపిణీ చేయాలని సూచించారు. ఐదో కేటగిరీలోని వారికి ఏ మార్పు లేకుండా యథావిధిగా పింఛను సొమ్మును పంపిణీ చేయాల్సి ఉందని తెలిపారు. 64.75 లక్షల మంది పింఛనుదార్ల ఇళ్ల వద్ద రూ.4,369.82 కోట్లు, మిగిలిన మొత్తాన్ని రాష్ట్రంబయట ఉండే 43వేల మంది పింఛనుదారులు, బయట చదువుకునే దివ్యాంగ విద్యార్థులకు డీబీటీ పద్ధతిలో పంపిణీ చేయాలని ఆదేశించారు.

## ఢిల్లీ ఎయిమ్స్‌లో చేరిన ఎల్‌కే అద్వానీ

మాజీ ఉప ప్రధాని, బీజేపీ కురువృద్ధుడు లాల్ కృష్ణ అద్వానీ బుధవారం ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. వృద్ధాప్య సంబంధిత సమస్యల కారణంగా ఆయన అడ్మిట్ అయ్యారు. వృద్ధాప్య సమస్యల విభాగానికి సంబంధించిన వైద్యుల పర్యవేక్షణలో అద్వానీ ఉన్నారు. కాగా ఆయన ఆరోగ్యం బాగానే ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. అద్వానీ రాజకీయ జీవితం విషయానికి వస్తే, కేంద్ర హెూం మంత్రిగా, ఉప ప్రధానిగా అటల్ బిహారీ వాజ్‌పేయి (1999-2004) క్యాబినెట్‌లో బాధ్యతలు నిర్వహించారు. 2009 సార్వత్రిక ఎన్నికలకు ముందు అద్వానీని ప్రధానమంత్రి అభ్యర్థిగా బీజేపీ పార్లమెంటరీ బోర్డు అధికారికంగా ప్రకటించింది. అయితే ఆ ఎన్నికల్లో యూపీఏ-2 అధికారంలోకి వచ్చింది. అద్వానీ నవంబర్ 8, 1927న కరాచీ (ప్రస్తుత పాకిస్థాన్)లో జన్మించారు. 1942లో స్వయంసేవక్‌గా ఆర్ఎస్ఎస్‌లో చేరారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా 1986 నుంచి 1990 వరకు, ఆ తర్వాత 1993 నుంచి 1998 వరకు, అనంతరం 2004 నుంచి 2005 వరకు అద్వానీ బాధ్యతలు నిర్వహించారు. 1980లో పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి అత్యధిక కాలం పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన వ్యక్తిగా అద్వానీ నిలిచారు.

## నీట్ పేపర్ లీకేజీ నిందితులను కఠినంగా శిక్షిస్తాం: ద్రౌపదీ ముర్ము

నీట్ పేపర్ లీకేజీ అంశం దేశవ్యాప్తంగా ఎంతటి కలకలం సృష్టించిందో తెలిసిందే. ఈ అంశంపై పార్లమెంట్‌లో ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన సమయంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము స్పందించారు. నీట్ పేపర్ లీకేజీ నిందితులను కఠినంగా శిక్షిస్తామని అన్నారు. అలాగే ప్రభుత్వం న్యాయమైన విచారణకు కట్టుబడి ఉందని తెలిపారు. పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరీక్షల ప్రక్రియను మరింత సమర్థంగా నిర్వహిస్తామని తెలిపారు. "ఇటీవలి అవకతవకలు, పేపర్ లీక్‌లను దృష్టిలో పెట్టుకుని పరీక్షా విధానాన్ని మెరుగుపరచడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది" అని ముర్ము చెప్పారు. ఇలాంటి సంఘటనలు (ప్రశ్న పత్రాలు లీక్) చాలా రాష్ట్రాల్లో జరిగాయని చెప్పిన రాష్ట్రపతి.. రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ద్రౌపదీ ముర్ము అన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ పగ్గాలు ఎవరికి?

**పరిశీలనలో పలువురు నేతల పేర్లు.. బీసీ కోటాలో మహేశ్ కుమార్ గౌడ్**

**ఎస్టీ కోటాలో తెరపైకి బలరాం నాయక్.. ఎస్సీ కోటానూ పరిగణలోకి**

**తీసుకుంటే భట్టి విక్రమార్క, సంపత్.. సీఎం సహా.. ముఖ్య నేతలంతా ఢిల్లీలోనే**

హైదరాబాద్, జూన్ 27 : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ)కి కొత్త అధ్యక్షుడిని నియమించేందుకు అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. రేవంత్‌రెడ్డి ఓ వైపు సీఎంగా.. మరోవైపు పీసీసీ చీఫ్‌గా జోడు పదవులు నిర్వహిస్తుండగా.. పార్టీ పగ్గాలను మరొకరికి ఇవ్వాలని కాంగ్రెస్ పెద్దలు భావిస్తున్నారు. ఓ దశలో రేవంత్‌రెడ్డి కూడా తాను ప్రభుత్వ బాధ్యతలకే పరిమితం కానున్నట్లు అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లారు. టీపీసీసీ చీఫ్‌గా రేవంత్‌రెడ్డి కాంగ్రెసను అధికారంలోకి తీసుకురావడమే కాకుండా.. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో 8 ఎంపీ సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేశారు. వచ్చేనెల ఏడో తేదీతో రేవంత్‌రెడ్డి పీసీసీ బాధ్యతలను స్వీకరించి మూడేళ్లు పూర్తవుతాయి. దీంతో కొత్త పీసీసీ చీఫ్ ఎంపికపై కసరత్తు ప్రారంభమైంది. సీఎం రేవంత్ సహా ముఖ్య నేతలంతా ఢిల్లీలోనే ఉన్న నేపథ్యంలో పీసీసీపై శుక్రవారం స్పష్టత వచ్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. కాగా, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ ఈ అంశంపై రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు.. సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహా పలువురు సీనియర్ల అభిప్రాయాలను ఏఐసీసీ సేకరిస్తోంది. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్, ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ గౌడ్ కూడా ఈ అంశంపై సోనియాగాంధీని కలిశారు. ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. హుటాహుటిన ఢిల్లీకి వెళ్లి,, దీపాదాస్ మున్షీతో భేటీ అయ్యారు. గురువారం రాత్రి జరిగిన ఈ భేటీలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మధుయాష్కీ, మహేశ్‌కుమార్ గౌడ్ కూడా ఉన్నారు. సీనియర్ నేతలతో పాటు ఆశావహులంతా ఢిల్లీలో మకాం వేయటంతో కాంగ్రెస్ పార్టీలో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అయితే కాంగ్రెస్ అధిష్టానం ఏసామాజికవర్గం వైపు మొగ్గు చూపుతుందనేదే ఇప్పుడు కీలకంగా మారింది.

### సామాజిక సమీకరణాలే కీలకం!

రెడ్డి సామాజికవర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావటంతో.. పీసీసీ అధ్యక్ష పదవిని ఆ వర్గానికి ఇచ్చే అవకాశం కనిపించడంలేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాలకు చెందినవారిలో ఒకరికి పీసీసీ చీఫ్ పదవిని అప్పగిస్తారనే అంశంపై స్పష్టత ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే బలహీనవర్గాల్లో.. బీసీలకిస్తారా? ఎస్సీలకిస్తారా? ఎస్టీలకిస్తారా? అనేది ఇంకా తేలాల్సి ఉందని వివరిస్తున్నాయి. సీనియర్లంతా పీసీసీ అధ్యక్ష పదవికి పోటీపడుతుండటంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తటస్థంగా వ్యవహరిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

### బీసీ కోటాలో మహేశ్ ఆశలు

పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మహేశ్‌కుమార్ గౌడ్.. రేసులో ముందు వరుసలో ఉన్నారు. పార్టీలో సీనియర్ నేతగా మహేశ్‌కు గుర్తింపు ఉంది. ఢిల్లీ పెద్దలతో కూడా సత్సంబంధాలున్నాయి. పీసీసీ వ్యవస్థీకృత వ్యవహారాలనూ మహేశ్ పర్యవేక్షించారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన నిజామాబాద్ అర్బన్ టికెట్‌ను ఆశించినప్పటికీ అవకాశం రాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్సీగా నియమితులయ్యారు. ముఖ్యమంత్రి, పీసీసీ చీఫ్ పదవులకు రెడ్డి-బీసీ కాంబినేషన్ 1992 నుంచి కొనసాగుతోందని, ఇప్పుడు కూడా ముఖ్యమంత్రి రెడ్డి వర్గానికి చెందిన నేత కావడంతో.. ఇప్పుడు మహేశ్ పీసీసీ చీఫ్ పదవిని ఆశిస్తున్నారు. మరోవైపు బీసీ కేటగిరీలో




మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ మధుయాష్కీ పేర్లు కూడా అధిష్ఠానం పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ముగ్గురూ గౌడ సామాజికవర్గానికి చెందినవారే కావడం గమనార్హం..! రాష్ట్రంలో పుంజుకుంటోన్న బీజేపీ బీసీ నాయకత్వం వైపే మొగ్గుచూపుతున్న నేపథ్యంలో.. ఇప్పుడు కాంగ్రెస్ కూడా పీసీసీ పగ్గాలను అదే వర్గానికి ఇస్తుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

### అనూహ్యంగా తెరపైకి బలరాంనాయక్

పీసీసీ చీఫ్ రేసులో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్ పేరు కూడా అనూహ్యంగా తెరపైకి వచ్చింది. బలరాం నాయక్ ఎస్టీ కేటగిరీలో మెజారిటీ ఉపకులమైన 'లంబాడా' వర్గానికి చెందిన వారు. 2009-14 మధ్యకాలంలో కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. అప్పట్లో ఎవరూ ఊహించని రీతిలో సోనియాగాంధీ ప్రతిపాదనతో బలరాం నాయక్‌కు కేంద్ర క్యాబినెట్‌లో స్థానం దక్కింది. వివాద రహితుడు, అధిష్ఠానానికి విధేయంగా ఉంటారనే పేరు ఆయనకు ఉంది.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం నిత్యవసర వస్తువులు అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన టంటం వెంకటేష్ ఇటీవల మరణించారు.బొల్లు రాజశేఖర్ సహకారంతో ఉజ్వల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించి నిత్యావసర వస్తువులతో పాటు పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజు,సతీష్ రెడ్డి,వెంకటేష్ ,రవి ,శ్రీరాములు, శివ ,నర్సింహ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## అండర్ టెన్ జిల్లాస్థాయి చె స్ టోర్నమెంట్ విజేతగాలి జిల్లేపల్లి శర్వాన్

జనసముద్రం ప్రతినిధి మునగాలకోదాడలో జరిగిన మేకల అభినవ్ స్మారక అండర్ టెన్ జిల్లాస్థాయి చెస్ టోర్నమెంట్లో మునగాల మండలం తాడ్వాయి గ్రామానికి చెందిన జిల్లేపల్లి లింగయ్య నాగేంద్ర కుమారుడు జిల్లేపల్లి శ ర్వాన్ జిల్లాస్థాయి చెస్ టోర్నమెంటులో ద్వితీయ బహుమతి విజేతగా నిలిచారు జిల్లేపల్లి శర్వాన్ కోదాడలోని తేజ టాలెంట్ స్కూల్లో 4వ తరగతి విద్యను అభ్యసిస్తున్నారు జిల్లా స్థాయి చె స్ పోటీలో విజయం సాధించడం వలన కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

## జీవితంపై విరక్తి చెంది యువకుడు ఆత్మహత్య



జన్నారం మండలం విలేఖరి, జన సముద్రం న్యూస్, జూన్ 27దండేపల్లి మండలంలోని తాళ్లపేటకు చెందిన కె.రఘు జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని జన్నారం ఎస్సై రాజ వర్ధన్ తెలిపారు. రఘు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడడం, కుటుంబాన్ని సరిగ్గా చూసుకోలేక పోవడంతో జన్నారం మండలంలోని ధర్మారం రోడ్డు సమీపంలో ఉన్న ఈద్గా వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడన్నారు. బంధువులు ఆయనను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా గురువారం మృతి చెందాడన్నారు.




## మానవత్వం చాటుకున్న యువకుడు వేపూరి సుధీర్

జనసముద్రం ప్రతినిధి మునగాలప్రజలకు సేవ చేయాలనే తపనతో అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడి తనకు ఉన్నదాంట్లో పలు స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజల అందరికీ అందుబాటులో ఉండే నడిగూడెం గ్రామానికి చెందిన యువకుడు వేపూరి సుధీర్ మరో మారు తన మానత్వాన్ని చాటుకున్నారు విజయవాడ హైదరాబాద్ నేషనల్ హైవే మునగాల మండలం మాధవరం మొద్దుల చెరువు రోడ్డు మార్గాల్లో గురువారం ద్విచక్ర వాహనాన్ని విజయవాడకు వెళుతున్న ఇటిగ కారు అతివేగంగా ఢీకొట్టడంతో మునగాల మండలం తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన వీరబాబు తలకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరుగుతుండగా భయపడి చూసి చూడనట్లుగా ఎవరు పట్టించుకోకపోవడంతో అటుగా వెళుతున్న సుధీర్ వెంటనే స్పందించి సిఐ ఎస్ఐ పోలీసులకు 108కు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి గాయపడిన వ్యక్తిని వెంటనే 108 వాహనంలో స్థానికులతో కలిసి సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు 108 పోలీసులకు సమాచారం ఇచ్చి మానవత్వం చాటుకున్న యువకుడు సుదీర్ ను పోలీసులు అభినందించారు ప్రతి ఒక్కరు సమాజం పట్ల సేవ గుణం మానవత్వం కలిగి ఉండాలని ఎవరికైనా ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే వెంటనే పోలీసులకు 100 108 కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు పోలీసు వారు విజ్ఞప్తి చేశారు

# మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్. :27దేవరకొండ డివిజన్ పోలీస్ శాఖ మరియు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ మరియు వివిధ విద్యాశాఖలు వివిధ సంఘాలు వారి ఆధ్వర్యంలో ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవబి అవగాహన ర్యాలీఉదయం 9:30 నిమిషాలకు దేవరకొండ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి, డిండి చౌరస్తా వరకు ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమాన్ని డి ఎస్ పి గిరిబాబు గారు, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వి టి. , ఎమ్ ఆర్ ఓ. సంతోష్ కుమార్, సి ఐ నరసింహ, అందరితో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. అనంతరం ర్యాలీగా డిండి చౌరస్తా వరకు శ్లోకాలతో నడుచుకుంటూ వెళ్లి, అక్కడ డి ఎస్ పి గిరిబాబు గారు మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు బానిస కావడం ఎంతో దురదృష్టకరమని, ముఖ్యంగా అతి చిన్న వయసులోనే ఇలాంటి మాదక ద్రవ్యాలకు యువత అలవాటు పడటం అనేది దురదృష్టకరమని, దానికి తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించవలసి ఉంటుందని, తాము కొన్ని స్పెషల్ బృందాలను తయారు చేసి ప్రతి కాలేజీకి, స్కూలుకు వెళ్లి మాదకద్రవ్యాల పైన అవగాహన కల్పిస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ యొక్క అవగాహన ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రమేష్, ఎక్సైజ్ సి ఐ శ్రీనివాస్, ఎస్ ఐ సైదులు, మరియు సిబ్బంది, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, కరుణాకర్, తాళ్ల సురేష్, బైట్ కంప్యూటర్



మొహమ్మద్, పగిడిమర్రి శ్రీనివాస్ ,వంగూరు వెంకటేశ్వర్లు, వెంకటేష్ ,కరాటే మాస్టర్ శ్రీను, డాన్స్ మాస్టర్ జగన్, సన్నీ ,సవేర్ ,సాయి, అన్వర్, పీఈటీలు జే చంద్రయ్య ,నాగరాజు ,రజిత, రామ్ చందర్, మురళి, రవి, వివిధ పాఠశాలల సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, వివిధ అధికారులు, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు, కళాకారులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పైలెట్ కొర్ర అరవింద్ చౌహాన్ కు ఘనంగా సన్మానం

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :27దేవరకొండ పట్టణంలోని అయ్యప్ప నగర్ లోని సెంటిమెరిస్ హైస్కూల్లో తెలంగాణ రాష్ట్రంలో మారుమూల గిరిజన ప్రాంతం దేవరకొండ మండలంలోని గన్య నాయక్ తండ,గ్రామ పంచాయతీకి చెందిన కొర్ర కుమార్ – బుజ్జి పుణ్య దంపతుల కుమారుడు కొర్ర అరవింద్ చౌహన్ పైలెట్ ఉద్యోగం పొందినందున సెంటిమెరిస్ హై స్కూల్ ఆవరణలో ప్రిన్సిపాల్ నక్షత్ర ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షతన పైలెట్ ఉద్యోగం పొందిన కొర్ర అరవింద్ చౌహన్ ను శాలువాతో సత్కరించి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ నక్షత్ర ను కూడా శాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతంలో నివసించే అరవింద్ తల్లిదండ్రులు. దేవరకొండ లో గల సెంటి మేరీ స్కూల్లో తక్కువ ఫీజు తో నాణ్యమైన విద్యను అందిస్తూ పిల్లలను క్రమశిక్షన పరంగా భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా చైతన్యం చేస్తున్నందుకు సెంటిమెరిస్ స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయు నీలను అభినందించారు. భవిష్యత్తులో ఈ స్కూల్లో పిల్లలు దేశానికి ప్రపం చానికి దిక్సూచిగా ఉండాలని కోరారు.అరవిందు చౌహన్ ఉద్యోగ బాధ్యతతో పాటు సమా జానికి




సంఘ శ్రేయస్సుకు తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీతలు చోల్లేటి భాస్కరాచారి,అంకం చంద్రమౌళి, మాజీ సర్పంచ్ నేనావత్ గోపాల్ నాయక్, రాసమల్ల నాగయ్య ముదిరాజ్, చేరుపల్లి జయలక్ష్మి, కూరెళ్ల కృష్ణచారి,మునిని సత్యం, వనం శ్రీనివాసులు, గౌరోజు బ్రహ్మచారి, కొర్ర కిషన్ నాయక్ మరియు వనం బుచ్చయ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# సేవా రత్న జాతీయ అవార్డు ను అందుకున్న మాద గోవర్ధన్ గౌడ్

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :27సేవా రత్న జాతీయ అవార్డు –2024 సంవత్సరమునకు గాను పి.ఏ.పల్లి మండలం. అక్కంపల్లి గ్రామానికి చెందిన మాద గోవర్ధన్ గౌడ్ అందుకున్నాడు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించి విద్యార్థి దశలో నుండే డా.బి.ఆర్.అంబేద్కర్, స్వామి వివేకానంద లను ఆదర్శం గా తీసుకొని సామాజిక సేవా దృక్పథంతో ఉంటూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అయిన చదువు వెలుగు, జన్మభూమి, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన,మొక్కల పెంపకం,పల్స్ పోలియో మొదలగు వాటిలో చురుకుగా పాల్గొన్నాడు. కుటుంబ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ మొదలగు అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాడు , మహిళా సాధికారత,యువత సాధికారత, బాల్యవివాహాల నిర్మూలన మొదలగు అంశాలపై సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించేది.పేద విద్యార్థులకు చదువుల నిమిత్తం తగు సహాయం అందించడంలో ముందు ఉండేది.వృద్ధులకు,పేదలకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించేది, మానసిక వికలాంగుల పునరావాస కేంద్రం నిర్వాహణ మొదలగు సేవా కార్యక్రమాలతో పాటు ప్రజా ఉద్యమాలలో పాల్గొని ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేసినాడు. బహుజన సాహిత్య అకాడమీ (బీ .ఎస్ .ఏ) గోవర్ధన్ గౌడ్ సేవలను గుర్తించి సేవా రత్న జాతీయ అవార్డు కు ఎంపిక చేసినారు,జూన్ 25 వ తేదీన హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 7 వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధా కృష్ణ గారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 200 మంది డెలిగేట్స్





హాజరు అయినారు.అవార్డు అందజేసిన వారి తో పాటు బీ .ఎస్ .ఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం.గౌతం , రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు. గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ... నా యొక్క సేవలను గుర్తించి అవార్డు అందజేసిందుకు బీ .ఎస్ .ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధా కృష్ణ గారికి, డా.చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.మేము సద్గురు చారిటబుల్ ట్రస్ట్ స్థాపించినాము దాని ద్వారా మాయొక్క సేవలను విస్తృతం చేస్తామని తెలిపారు.



## గల్ఫ్ కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి.

జన్నారం జన సముద్రం న్యూస్:గల్ఫ్ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని టీజీ డబ్ల్యూ డబ్ల్యూ సి దుబాయ్ శాఖ ప్రెసిడెంట్ అలీమ్ డిమాండ్ చేశారు మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామం లో ఇటీవల మృతి చెందిన గల్ఫ్ కార్మికుని కుటుంబానికి గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అలీమ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి ఉపాధి వేటలో అసువులు బాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ యజమాని మృతి చెందడం వల్ల కుటుంబం రోడ్డున పడుతుందని వారు దిక్కులేని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు గల్ఫ్ కార్మికుల కుటుంబాలను గుర్తించి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేసి 500 కోట్ల రూపాయలతో బడ్జెట్ కేటాయించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర జిల్లా నాయకులు అమరకొండ తిరుపతి , మగ్గిడి తిరుపతి పరకల మహేష్ ,హస్సెన్, సంద సుదర్శన్, దుమ్మల ఎల్లయ్య, అంజి , రజలింగు తదితరులు పాల్గొన్నారు



తెలంగాణ ప్రభుత్వం
ఉపాధి మరియు శిక్షణ శాఖ

తేది:-27-06-2024.

[illegible]

[illegible] 29-06-2024 [illegible] 11:00 [illegible] F8, [illegible] 31 [illegible]

వాటి వివరాలు

| Sl. No | Position | No. of Vacancies | Qualification | Salary and Other allowances | Gender | Place of Working |
|---|---|---|---|---|---|---|
| 1 | [illegible] | 28 | SSC | 15000+ Incentives (per month) | | |

## భువనగిరిలో పేటీఎం కంపెనీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరిలో ఈనెల 29న పేటీఎం కంపెనీ ఆధ్వర్యంలో 31 ఖాళీలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి తెలిపారు.కలెక్టర్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. అర్హత గల అభ్యర్థులు తమ సర్టిఫికెట్లతో ఈ నెల 29న ఉదయం 11 గంటలకు ఉపాధి కల్పన అధికారి కార్యాలయానికి రావాలని కోరారు.

## పుల్గర్ చర్ల గ్రామంలో అంగన్వాడి సెంటర్లో గ్రోత్ అండ్ డెవలప్మెంట్ పరీక్షలు



జనసముద్రం వనపర్తి జిల్లా న్యూస్ జూన్ 27.వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం గ్రోత్ మేల్ డౌలాప్ మెంట్ అధికారుల సూచన మేరకు అంగన్వాడి సెంటార్లలో గ్రోత్ మేల్ పరీక్షలు నిర్వయించారు. పుల్గర్ చర్ల గ్రామం అంగన్వాడి సెంటర్లలో చిన్న పిల్లలు ఎదుగుదల (గ్రోత్ మేల్ డెవలప్మెంట్) పరీక్షలు జరిగాయి, పిల్లల ఎదుగుదల, మరియు ఎత్తు బరువు కొలతలు, హెల్త్ కండిషన్, చూశారు. గ్రామ ఆశవర్కర్ మధుగం ఉషారాణి, అంగన్వాడి టీచర్ బిజ్జా సుగుణమ్మ, మరియు అంగన్వాడీ అయలు అలకుంట లక్ష్మి, ద్యావని లక్ష్మమ్మ, పంచాయితీ సెక్రటరీ (స్పెషల్ ఆఫీసర్) రాఘవేంద్ర, పోస్ట్ మ్యాన్ జానకి రాముడు, మరియు గ్రామ పెద్దలు కలమూరి మల్లేష్, బర్కలి వెంకటేష్, చిన్న బొజ్జన్న, పరమేష్ పాల్గోన్నారు.




## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డును అందుకున్న వసుకుల సత్యనారాయణ

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :27 దేవరకొండ పట్టణంలోని చెందిన వసుకుల సత్యనారాయణ విద్యార్థి దశ నుంచి ప్రజా ఉద్యమాలలో, అడిషనల్ డివిజన్ ఇంజనీర్ గా బహుజన ఉద్యమాలలో, సామాజిక ఉద్యమంలో, సమాజ సేవలో, ఉంటూ అంబేద్కర్ వాదిగా అంబేద్కర్ భావజాలను కలిగి వివిధ ప్రజాసేవ కార్యక్రమంలో పాల్గొనందుకు గాను గుర్తించి జూన్ 25 వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి బహుజన వెస్టర్న్ రైటర్స్ ఏడవ రాష్ట్రస్థాయి సమావేశం సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ వారు అందించే అవార్డులలో భాగంగా జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ గారి చేతుల మీద అందుకున్నారు. అవార్డును సెలక్షన్ చేసిన రాష్ట్ర సెలెక్టెడ్ కమిటీ మెంబెర్ సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాల నుంచి 200 మంది డెలిగేట్స్ హాజరయ్యారు .బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నేను మరింత ఉత్సాహంతో సామాజిక ఉద్యమాలలో పాల్గొని ప్రజలకు చేరువై అన్ని వర్గాలను కలుపుకొని పోయి సేవ చేస్తానని తెలిపారు



## ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అడ్వర్టైజ్మెంట్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

పల్లె సతీష్ జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అడ్వర్టైజ్మెంట్ అసోసియేషన్ కరీంనగర్ శాఖ నూతన కార్యవర్గం గురువారం ఎన్నికైంది. నగరంలోని మినీ పద్మనాయక కల్యాణ మండపంలో అసోసియేషన్ సభ్యులు సమావేశమయ్యారు. అసోసియేషన్ కార్యాచరణపై చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా దండే జనార్దన్ రెడ్డి, అధ్యక్షులుగా యెలిగేటి కమలాకర్, ప్రధాన కార్యదర్శిగా గంగుల మహేందర్ రెడ్డి, కోశాధి కారిగా కొమిరె మల్లయ్య గౌడ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా రేణ మల్లయ్య, ఆకుల నాగ య్య, పిచర లక్ష్మణ్ రాజు, సంయుక్త కార్యదర్శులుగా సిరిపురం నాగభూషణం, ముస్కుల విద్యాసాగర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కటుకం కేశవ్, బరిగేల ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులుగా ఎన్‌లక్ష్మణ్ రావు, జే.సత్యారాజ్, ఎం.కుమార్, యూ. రాజేశం, ఎస్. శ్రీధర్, ఎం. డి. అజిజ్, బి. కనుకయ్య గౌడ్, పీ పి.ప్రవీణ్ కుమార్, ఏ. మునీశ్వర్, ఎం. చక్రపాణిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులంతా నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. మరియు అధ్యక్షులు, అధ్యక్షుల వారిని రాము యాడ్ ఏజెన్సీ రాము గారు సన్మానించడం జరిగింది



## మహబూబాబాద్ మరియు గూడూరు మండల విద్యా సంస్థల సందర్శించిన ఐటిడిఎ పిఓ చిత్ర మిశ్రా

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 27 డిడి యెర్రయ్య , ఆర్ సి ఓ రాజ్యలక్ష్మి మరియు ఏటీడీఓ సత్యవతి తో కలిసి సంయుక్త వారు తనిఖీలో పాల్గొన్నారు. 1. ఆశ్రమ ఉన్నత పాఠశాలలు బాలికలు మహబూబాబాద్ 2. ఏహెచ్ ఎస్ ముత్యాలమ్మగూడెం 3. గూడూరు మండలం దామరవంచ గిరిజన సంక్షేమం అప్‌గ్రేడ్ చేసిన జూనియర్ కళాశాలలలో తనిఖీ నిర్వహణలో భాగంగా విద్యార్థులతో సంభాషించారు. మరియు అందించబడుతున్న ఆహార నాణ్యత ప్రమాణాలను పరిశీలించి బాగున్నాయని ధృవీకరించారు. అలాగే కిచెన్ షెడ్ మరియు డైనింగ్ హాల్ ప్రాంతాలైన– తాగునీటి నిర్వహణ సమస్యల కోసం ఆర్వో ప్లాంట్లు పరిశీలించారు డైనింగ్ మరియు కాంప్లెక్స్,టాయిలెట్ సంబంధిత మరమ్మతులు ఏవైనా ఉన్నట్లు అయితే ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పైకప్పు మరియు తాగునీటి సరఫరా లీకేజీ సమస్యలు ఏవైనా ఉంటే వాటిని త్వరగా రిపేరు చేయించి పిల్లలకి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న తరగతి గది మరియు డార్మిటరీ లలో లైట్లు మరియు ఫ్యాన్లు పరిశీలించారు. సంస్థల్లో కొనసాగుతున్న మరమ్మత్తు పనులే కాకుండా, ఏదైనా బ్యాలెన్స్ పని ఉంటే, దానిని అవసరానికి అనుగుణంగా పూర్తి చేయాలాన్నారు.



## శ్రీ షిర్డీ సాయి అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాలుజి కార్య క్రమం లో పాల్గొన్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :27దేవరకొండ పట్టణంలో శ్రీ షిరిడీ సాయిబాబా %ఓ% జ్ఞాన సరస్వతి దేవి దేవాలయ 18వ అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ప్రార్ధించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం వలన మనసుకు ప్రశాంతత లభిస్తుందని ఆయన చెప్పారు. భక్తి శ్రద్ధలతో భగవంతుణ్ణి ప్రార్దించి , కార్యాలని ప్రారంభిస్తే తప్పక విజయం సాధిస్తామని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహ , మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్ , ఆలయ కమిటీ చైర్మన్ %ఓ% సభ్యులు ,స్థానిక నాయకులు , దేవరకొండ ఆర్యవైశ్య సంఘం సభ్యులు , తదితరులు కూడా పాల్గొన్నారు.



## స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ కు సన్మానం

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్. 27)జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదివిన చిట్టిమల్ల సంధ్యకు టీఎస్ పిఈసెట్(తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్)లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ రావడంతో ఆ విద్యార్థినిని ఉపాధ్యాయులు సన్మానించారు. ప్రధానోపాధ్యాయురాలు నిర్మల మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తున్నామన్నారు. సంధ్యకు స్టేట్ ఫస్ట్ ర్యాంక్ రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదు ను ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలిఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ , ఐపీఎస్





మహబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 27 గ్రామాలలో ప్రతి సమాచారం సిబ్బందికి తెలిసుండాలిగార్ల పోలీస్ స్టేషన్ ను సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ , ఐపీఎస్ పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్లైన్ లో ఎంట్రి చేసి ఫిర్యాదు దారులకు రిసిప్ట్ ఇవ్వాలని మరియు వచ్చిన ఫిర్యాదుల పై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్ పోలీస్ అధికారులను, సిబ్బందినీ ఆదేశించారు. జిల్లా ఎస్పీ గార్ల పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను, స్టేషన్ పరిసరాలను మరియు పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేసి పరిశీలించారు. అందులో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు . రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను తదితర ప్రదేశాలను పరిశీలించారు. అలాగే కోర్టు విధులు నిర్వహించే అధికారుల రూమ్ లో రికార్డ్స్ భద్రపరచుట, 5 ఎస్ అమలు తీరును పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను, గదులను, రికార్డులను ఎవరి పరిధిలో వారు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్ ను తనిఖి చేశారు, రికార్డులను ఏ రోజుకు ఆ రోజు పెండింగ్ లేకుండా అప్డేట్ చేసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లో నమోదయిన గ్రేవ్, నాన్ గ్రేవ్ సిడి ఫైల్స్ ను పరిశీలించి, పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని ఎస్సై కు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నందు 5%ఎ% ను ఎవరి పరిధిలో వారు నిత్యం అమలు అయ్యేటట్లు చూసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయో తెలుసుకొని ,ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. రోజు పాయింట్ బుక్స్ లను విజిట్ చేయలని, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని , రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్ మరియు పాత నేరస్థుల పై నిఘా పెట్టాలని బ్లూ కోల్ట్స్ సిబ్బందికి అధికారులకు సూచించారు. రిసెప్షన్ సిబ్బంది విధులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదు ను ఆన్లైన్ లో ఎంట్రీ చేసి పిర్యాదు దారులకు రీసిప్ట్ ఇవ్వాలని సూచించారు. గ్రామాలలో గొడవలు , అక్రమ రవాణా కు సంబంధించిన ప్రతి సమాచారం ముందస్తుగా తెలుసుకొని ఉండాలని, సి సిటిఎన్ఎస్ అప్లికేషన్ పై ఎప్పటికప్పుడు డాక్యుమెంట్స్ ను అప్లోడ్ చేయలని సూచించారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, సిబ్బంది అందరూ బాధ్యత యుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు,గార్ల బయ్యారం సీఐ రవి కుమార్, గార్ల ఎస్.ఐ జీనాథ్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## చిలుకోడు పి.హెచ్.సి సబ్ సెంటర్ ను సందర్శించిన డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ అంబరీష్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 27 గురువారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష్ సబ్ సెంటర్ చిలుకోడు పి. హెచ్.సి డోర్నకల్ సందర్శించి గురువారం డి.వార్మింగ్ డే మాప ప్రొందును పరిశీలించడం జరిగింది. అలాగే సబ్ సెంటర్ లోని రిజిస్టర్లు రికార్డ్స్ ని పరిశీలించడం జరిగినది పరిశీలించడం ఈ మాప ప్ రౌండ్ లో మిస్సయిన పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్లు అందించాలని కోరారు. అలాగే బడికి రాని పిల్లలు అంగన్వాడి సెంటర్ లో మిస్ అయిన పిల్లలు మోడల్ స్కూల్ లోని స్కూల్లోని పిల్లలు అందరికీ ఈ టాబ్లెట్స్ అందించాలని సూచించారు. ఆశాలకు తగు సలహాలు సూచనలు ఈ సీజన్లో వచ్చే వ్యాధులకు సంబంధించి ముందుగానే చర్యలు చేపట్టాలని కోరినారు అలాగే పరిసరాలు పరిశోధంగా ఉంచుకోవాలని తెలిపారు. దోమలు అభివృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించి నిర్మించాలని లయన్ డిపార్ట్మెంట్ లను కోఆర్డినేట్ చేసుకొని చర్యలు తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కృష్ణార్జునరావ్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్, ఏఎన్ఎం రజిత, డి పి హెచ్ ఎన్ కావేటి మంగమ్మ, ఎం.ఎల్.హెచ్పి సరోజన, హెచ్ ఎస్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## దుర్గి లో రైతులకు ప్రభుత్వం ఇచ్చే కందుల సంచులు అందజేసిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, జూన్ 27, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి. మండలంలోని పరిసర గ్రామాల రైతులకు ప్రభుత్వం ఇచ్చే కందుల సంచులను గురువారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దుర్గి లో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తోపాటు దుర్గి మండలం ఎంపీపీ సునీత సాయి శంకర్, ఎంఆర్ఓ రజనీ కుమారి, ఎంపీడీవో జి.వి.ఎల్.ఎన్.గుప్తా పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు మండలానికి చెందిన ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు .



## పనులు త్వరితగతిన చేయమని అధికారులను ఆదేశించిన ముక్కా రుపానందరెడ్డి

రైల్వే కోడూర్ జన సముద్రం న్యూస్ జూన్ 27 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేల్ మండలం చిట్వేల్ నుంచి కోడూరు మధ్య రెండు వరుసల రహదారి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని రైల్వే కోడూర్ టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానందరెడ్డి అధికారులను ఆదేశించారు పనులను పరిశీలించిన ఆయన నాణ్యత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పనులు వేగవంతంగా జరగాలని అధికారులైన డిఈ జయప్రకాష్ ఏఈ నరేందర్ రెడ్డి కాంట్రాక్టర్ హెూలీ సుబ్బారెడ్డి తో చర్చించారు ఈయన వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు



## జ్వరాలు మరియు డయేరియా వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం. అసిస్టెంట్ మలేరియా అధికారి. జె. గోవిందరావు వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 27 విద్యార్థులు వర్షాకాలంలో జ్వరాలు మరియు అతిసార(డయేరియా ) మొదలగు అంటువ్యాలతో బాధపడే అవకాశం ఉందని విద్యార్థులు వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించడమే ముఖ్యమని అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు సూచించారు స్థానిక ఏలూరు అగ్రహారం ప్రభుత్వ బాలికా ఉన్నత పాఠశాల విద్యార్థులకు మలేరియా వ్యతిరేక మాసోస్తవ మరియు నీళ్ల విరోచనాలపై అవగాహన కల్పిస్తూ వర్షాకాలంలో వర్షపు నీరు ఎక్కువగా ఎక్కడ బడితే అక్కడ నిల్వ ఉండటం వలన దోమలు వృద్ధి చెంది దోమల ద్వారా మలేరియా, డెంగు, చికెన్ గున్యా,వైరల్ ఫీవర్స్ అలాగే నీరు కలుషితం వల్ల డయేరియా, టైఫాయిడ్, కామెర్లు మొదలగు అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని దీని నివారించాలంటే పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమని దోమలు వృద్ధి చెందకుండా దోమలు పెరిగే స్థలాలైనా నీళ్ల తొట్టెలు, డ్రమ్ములు, మూతల్లేని నూతులు, పూల కుండీలు రుబ్బురోలు ,ఫ్లవర్ వాజ్, ఎయిర్ కూలర్స్ ఎప్పటికప్పుడు శుభ్రపరచుకొని మూతలు పట్టుకోవాలని పనికిరాని వస్తువులైన టైర్లు, వాడేసిన కొబ్బరి బొండాలు పగిలిపోయిన ప్లాస్టిక్ మరియు ఇతర వస్తువులను విసర్జించాలని ఫ్రైడే డ్రై డే ఆచరించాలని అలాగే డయేరియా, టైఫాయిడ్, కామెర్లు మొదలు అంటువ్యాధులు దరిచేరకుండా వ్యక్తిగత పరిశుభ్రత భోజనానికి ముందు తర్వాత హ్యాండ్ వాష్ ఆచరించాలని, వేడి వేడి తాజా ఆహారపదార్థాలు భుజించాలి. అనారోగ్యం వస్తే అశ్రద్ధ చేయకుండా స్థానిక ఆరోగ్య కార్యకర్తను ఆశా కార్యకర్తను లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం న్ని సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మలేరియా హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు ఆరోగ్య కార్యకర్త %సూచీవీ% విజయ మేరీ, ఆశా కార్యకర్త వెంకటలక్ష్మి ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఉపాధ్యాయులు విజయలక్ష్మి సత్యనారాయణ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు



## ఫుడ్ పాయిజన్ కారుకులైన ప్రిన్సిపాల్ వార్డెన్ సస్పెండ్ చేయాలి

జన సముద్రం న్యూస్,27 జూన్,గుత్తి.డి సి ఓ ఆఫీస్ ముందు ధర్నా చేసిన ఏపీ.ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ....మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ %ఇూ మీఖీ% మాట్లాడుతూ గుత్తి నియోజకవర్గం లో రాజాపురం 40 మంది విద్యార్థులకు ఫుడ్డు పాయిజన్ కావడం జరిగింది దీనికి కారుకులైన ప్రిన్సిపాల్ గారిని వార్డెన్ గారిని సస్పెండ్ చేయాలి నీ ఎంక్వయిరీ పరవేశించి డి సి ఓ గారిని డిమాండ్ చేస్తా ఉన్నాం తప్పులు తప్పుకోవడానికి విద్యార్థి తల్లిదండ్రులు పైన తోసేస్తా ఉన్నారు విద్యార్థి తల్లిదండ్రులు ఫుడ్డు తేవడం వల్ల ఫుడ్ పాయిజన్ అయిందని డి సి ఓ గారు నిన్నటి రోజున పేపర్ స్టేట్మెంట్ ఇవ్వడం జరిగింది ఇవన్నీ కప్పు పుచ్చడానికి అని మేము భావిస్తున్నాం ఇమిడియట్ గా వార్డెన్ ప్రిన్సిపల్ ని సస్పెండ్ చేయాలని డిసిఓ గారిని కోరుతున్నాం గతంలో విద్యార్థి పాముకాటుకు గురై చనిపోవడం జరిగింది ఇలాంటివి జరగకుండా చూడాలని డి సి ఓ గారిని సెక్రెటరీ గారిని కోరుతున్నాం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలోడిసిఒ ఆఫీస్ బంద్ చేయించి దగ్గర ధర్నా చేయడం జరిగిందిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల లో విద్యార్థులకు చదువుతోపాటు పోస్ట్ ఆహారాన్ని అందించాలని డిసిఒ ఆఫీస్ దగ్గర ధర్నా చేయడం జరిగింది అదేవిధంగాజెన్నే చిరంజీవి స్టేట్ ప్రెసిడెంట్ మంత్రి సుదర్శన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఇలాంటివి పునరావతం కాకూడదని , %ణఒశీ% గారిని కోరడం జరిగిందికార్యక్రమంలో యువ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లపల్లి చంద్రశేఖర్ రాప్తాడు ఎస్సీ ఎస్టీ ఫోరం రామంజి నియోజవర్గం అధ్యక్షుడు తూముచెర్ల సాకే నరసింహులు రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు మీనుగ రామాంజనేయులు ఎమ్మార్పీఎస్ రాప్తాడునరేష్ గారు మురళి కృష్ణ గణేష్ %ఎంట% రామ్ చరణ్ నాయకులు రమణయ్య రాజశేఖర్ రాజు జై కృష్ణ ఓబుళపతి

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం న్యూస్



## బిక్కవోలుమండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా అశోక్ ఎన్నిక



జనసముద్రం న్యూస్:బిక్కవోలు,జూన్:27 తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మం డలం లో గత6సంవత్సరం లు గా అటు ప్రజలు కీ ప్రభుత్వం కీ వారధి లా పనిచేస్తున్న యూనియన్ బిక్కవోలు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రెస్ క్లబ్ అధికారులు తో మమేకమై ప్రజలు సమస్య లు ని అధికారులు ద్రుష్టి కీ తీసుకొని వెళ్లి వారి సమస్యలుకీ పరిష్కారం దిశగా ప్రజలు వైపు ఉంటూ అధికారులు, పోలీస్ వారు సహకారం తో మండలం లో యూని యన్ లోఉన్న జర్నలిస్ట్ లు తో కొనసాగుతుంది. అలాగే యూనియన్ లో ఏ సభ్యులు కీ కష్టం వచ్చిన యూనియన్ లో ఉన్న సభ్యులు అందరూ కలిసి ఏక దాటి గా ఒకే నిర్ణయం పై ఉంటూవారు కీ సహాయ సహకారం అందచేస్తున్నారు కరోనా సమయం లో ప్రజలు కీ ప్రభుత్వం కీ అధికారులు కీ యూనియన్ నుండి సహాయ సహకారాలు అందచేశారు. అనేది ప్రతీ ఒక్కరు కీ తెలిసిందే మరల యూనియన్ లో ఉన్న కట్టుబాట్లు యూనియన్ పద్ధతిలు ని బట్టి బిక్కవోలు మండలం లో పనిచేసే వర్కింగ్ జర్నలిస్ట్ లు అందరూ కలిసి మరొక సారి అధ్యక్షులు గా అశోక్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ యూనియన్ 30మంది సభ్యులు తో ప్రజా సమస్యలు పై అధికారులు కీ చేరే విధంగా సమాజం లో పాత్రికేయులు పాత్ర ఏ విధంగా ఉండాలి ప్రజలు కు వారు ఏ విధంగా కలిసి వెళ్ళాలి అనే భావం తో ముందు కు సాగిపోబో తున్నారు. యూనియన్ అధ్యక్షులు ఎమ్. అశోక్ మాట్లాడుతూ ప్రజలు సమస్యలు అధికారులు ద్రుష్టి కీ తీసుకెళ్లాలి జర్నలిస్ట్ లు పై ప్రజలు పెట్టుకొన్న నమ్మకానికి నాయం చెయ్యాలి అనేదిమా బాధ్యత అని ఇప్పుడు వరకు మండలం లో అధికారులు పోలీస్ వారు రాజీకీయ నాయకులు అందరూ సహకరిస్తూ వచ్చారు అలాగే ఇప్పుడు కొత్త గా మరల 30మంది తో యూనియన్ ని కొనసాగించాబోతున్నాం అని నా మీద నమ్మకం తో నా తోటి జర్నలిస్ట్ మిత్రులు నాపై పెట్టిన ఈ బాధ్యత ని, సక్రమంగా నా విధులు నిర్వహించడం జరుగుతుంది. అని ప్రతీ ఒక్కరూ కీ కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వం నుండి జర్నలిస్ట్ లు రావాల్సిన ఇళ్ల స్థలాలు గాని మరి ఇతర ప్రభుత్వం పథకాలు, జర్నలిస్ట్ లు పిల్లలు కీ చదువుకో నే పాఠశాల లో ప్రభుత్వం ద్వారా 50పెర్సెంట్ రాయితీ, అనే వాటి పై నియోజకవర్గం ఎమ్మెల్యే రామకృష్ణ రెడ్డి గారు తో మాట్లాడడం జరుగుతుంది అని మండలం లో ఎవరు కీ ఏ విధంగా అయినా జర్నలిస్ట్ లు నుండి సహకారం కావాలి అనే వారు మండలం తహసీల్దార్ కార్యాలయం పక్కన పోలీస్ స్టేషనవెనుక ఉన్న యూనియన్ ప్రెస్ క్లబ్ వద్ద, సంప్రదించగలరు అని తెలియచేశారు అలాగే యూనియన్ లో గండి రఘు,(సెక్రటరీ )గున్నం రమేష్ చౌదిరి (ఉపాధ్యక్షులు )విజయ్ ప్రసాద్ (జాయింట్ సెక్రటరీ )చైతన్య బుల్లి స్వామి రెడ్డి (ట్రెజర్ )పోల రాజు (జాయింట్ ట్రెజర్ )గా బాధ్యత లు స్వీకరించారు..యూనియన్ ముఖ్య సలహాకమిటీ దారులు గా ఊలపల్లి కీ చెందిన రమేష్ (రవి బాబు )బలభద్రపురం కీ చెందిన కొనాల వెంకటరెడ్డిని నియమించడం మిగతా కార్య వర్గ సభ్యులు తో యూనియన్ కొనసాగుతుందిఅని అశోక్ అన్నారు..ఈ సందర్భంగా జనసముద్రం న్యూస్ విలేకరి కర్రి దుర్గారెడ్డి మాట్లాడుతూ అశోక్ గత కొన్ని సంవత్సరాలు గా యూనియన్ కి ఎంతో సేవ చేస్తున్నారు అని అధ్యక్షుడు గా మరల అశోక్ ని ఎన్నుకోవడం సరైన నిర్ణయం అని ఆయన తన అభిప్రాయంన్ని తెలియజేసారు...





## సత్తెమ్మ తల్లి మొక్కు తీర్చుకున్న వెంకట్రాజపల్లి గ్రామ ప్రజలు

### ముఖ్య అతిథులు ముక్కా. వరలక్ష్మి రెడ్డి, ముక్కా. సాయి విశాల్ రెడ్డి ఎమ్మెల్యే అరవ శ్రీధర్

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జూన్ 27ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంచిట్వేల్ మండలం వెంకట్రాజపల్లి గ్రామంలోని సత్తెమ్మ దేవాలయం, పరిరక్షణ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రైల్వే కోడూరు టీడీపీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి గారి ధర్మపత్ని కా వరలక్ష్మి రెడ్డి, తనయులు ముక్క సాయి విశాల్ రెడ్డి కుటుంబసభ్యులకు మరియు రైల్వే కోడూరు అరవ శ్రీధర్ వారికి ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు.



## ప్రశాంతంగా జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష

రైల్వే కోడూర్ జన సముద్రం న్యూస్ జూన్ 27ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలంఓబులవారిపల్లి మండల పరిధిలోని సంజీవపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు జూన్ 27 వ తేదీన జరిగిన ప్రవేశ పరీక్షలో ఈరోజు ఆరవ తరగతిలో 160 మంది ఏడవ తరగతిలో వందమంది ఎనిమిదవ తరగతి లో 90 మంది 9వ తరగతిలో 47 మంది విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షను నిర్వహించినట్లు ఆ స్కూల్ ప్రిన్సిపాల్ మన్సూర్ ఆలీ విలేకర్ల సమావేశంలో తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షలో పాసైన విద్యార్థులకు స్కూల్లో చేరేందుకు అవకాశం ఉంటుందని అలా పాస్ గాని విద్యార్థులకు స్కూల్లో చేరే అవకాశం ఉండదని తెలియజేశారు అంతేకాకుండా పాస్ అయిన ప్రతి విద్యార్థి పేరును బయట గేటు కు వారి పేర్లు లిస్ట్ ద్వారా అతికిస్తామని తెలిపారు

## సంక్షేమ ఆద్యుడు అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో.... రాజకీయంగా పయనిస్తా:ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### -నందివాడ మండలం తుమ్మలపల్లిలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ.....ప్రథమ వార్షిక వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము

### -ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా....అభివృద్ధి... సంక్షేమం రెండు కళ్లుగా సీఎం చంద్రబాబు పాలన సాగుతుంది



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం.జూన్.27.నందివాడ మండలం తుమ్మలపల్లి గ్రామంలో గ్రామ టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ..... ప్రథమ వార్షిక వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సర్పంచ్ రాధాకృష్ణ మరియు గ్రామ టిడిపి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామ సెంటర్లోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.... జాతిపిత మహాత్మా గాంధీ... అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు నివాళు లర్పించిన ఎమ్మెల్యే వేనిగండ్ల రాము గ్రామస్తులతో కలిసి ర్యాలీగా ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. గ్రామస్తుల జిందాబాద్ ఎన్టీఆర్ నినాదాల మధ్య.... స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము.... టిడిపి జెండాను ఎగరవేసి.... వార్షికోత్సవ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గత ఐదేళ్లుగా మేము చెప్పిందే చేయాలి అన్నట్లు,సాగిన నియంత పాలనకు భిన్నంగా.....సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళుగ సీఎం చంద్రబాబు పాలన సాగుతుందన్నారు. ఖజానా ఖాళీ అయినా సరే ఎన్నికల హామీ మేరకు.... జులై ఒకటో తేదీన 7వెలు పెన్షన్ ఇచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటూ సీఎం చంద్రబాబు తన నిబద్ధతను చాటుకుంటున్నారని ఎమ్మెల్యే రాము కోరనున్నారు. ప్రజల నమ్మకాన్ని గెలుచుకొని.... 64% ఓటింగ్ తో.... మెజార్టీలో రాష్ట్రంలోనే తొలి పది స్థానాల్లో గెలుపొందిన నేను ప్రజలు కోరుకున్నట్లు... అభివృద్ధి.... సంక్షేమం రెండు నూరు శాతం ప్రజలకు అందించేలా శక్తి వంచన లేకుండా పని చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు ఇప్పటివరకు అధికారులతో నిర్వహించిన సమావేశాల్లో.... గత పాలకులు ప్రజల సమస్యలపై అసలు దృష్టి పెట్టలేదని తనకు అర్థమైందని రాము పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించడం..... రోడ్లకు మరమ్మత్తులు చేయడం ప్రాధాన్యతలుగా తీసుకొని కృషి చేస్తున్నానని.... ఇప్పటికే ఆ దిశగా సమస్యల పరిష్కారానికి చర్యలు కూడా తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము తెలియచేశారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, నందివాడ మండల టిడిపి నాయకులు, తుమ్మలపల్లి గ్రామ టిడిపి కమిటీ సభ్యులు, టిడిపి అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## అతిసార వ్యాప్తిని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు

### డయేరియా నివారణకు క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్. జూన్.27 ఏలూరు,జూన్,27: జిల్లాలో డయేరియా వ్యాప్తిని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లాలోని యంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులతో డయేరియా వ్యాప్తి నివారణ చర్యలపై తీసుకోవల్సిన అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా డయేరియా కేసులు కొన్ని మండలాల్లో నమోదు అవుతున్నాయని ఇందుకోసం జిల్లా యంత్రాంగం ఇప్పటికే పటిష్టమైన నియంత్రణ చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై, 1 నుంచి ఆగస్టు నెల చివరి వరకు డయేరియా నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు చేపట్టేందేకు కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. ఇందుకోసం జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. డయేరియా వ్యాప్తి నివారణ చర్యల్లో బాగంగా త్రాగునీరు కలుషితం కాకుండా జిల్లా వ్యాప్తంగా అధికారులు ఇప్పటికే అధికారులు చర్యలు చేపట్టారు. జిల్లాలో అతిసార వ్యాధి నివారణకు ముందస్తు జాగ్రత్త చర్యలుగా అన్ని త్రాగు నీటివనరులలోను నీటి పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి అధికారులను ఆదేశించారు. ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా జిల్లాలో త్రాగునీరు కలుషితం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీలు / పురపాలక సంఘాలలో ప్రజలకు అందించే త్రాగునీరు స్వచ్ఛమైనదిగా ఉండాలన్నారు. అప్పుడే అతిసార వ్యాధి ప్రబలకుండా ఉంటుందన్నారు. గ్రామాలు, పట్టణాలలోని ఓహెచ్ఎస్ఆర్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీలు / పురపాలక సంఘాలలో ప్రజలకు అందించే త్రాగునీటిని పరీక్షించి, కలుషితంగా లేదని తేలిన తరువాతే సరఫరా చేయాలన్నారు. అన్ని త్రాగునీటి వనరులను క్లోరినేషన్ చేయాలన్నారు. కలుషితమైన నేరుగా గుర్తించిన ప్రదేశాలలో వెంటనే నీటి కాలుష్యం నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 1.50 లక్షల మంది 5 సంవత్సరాలలోపు పిల్లలు ఉన్నారని, అంగన్ వాడీ కేంద్రాల్లో వున్న పిల్లలను త్రాగునీరు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని కాచిచల్లార్చిన నీరును వినియోగించేలా చూడటంతోపాటు అంగన్వాడీ కేంద్రాల సమీపంలో సంపూర్ణ పారిశుధ్యం అమలయ్యేలా చూడాలన్నారు. కొన్ని గ్రామాల్లో డ్రైనేజీ ప్రక్కనే త్రాగునీటి కుళాయిలు ఉండటం వల్ల నీరు కలుషితం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకొని డయేరియా వ్యాప్తి నియంత్రణకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఆర్వో ప్లాంట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ క్లోరినేషన్ నిర్వహించాలన్నారు. గ్రామాల్లో త్రాగునీరు పరీక్షలను రోజువారీ చేస్తు నివేదికలను పై అధికారులకు సమర్పించాలన్నారు. డయేరియా విషయంలో వైద్య ఆరోగ్య శాఖ పూర్తి అప్రమత్తంగా ఉండి ఎక్కడైనా కేసులు నమోదైతే వెంటన్ స్పందించి వైద్యసేవలు అందించాలన్నారు. అతిసార వ్యాధిపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన పరచి ప్రజలను చైతన్యం పరచాలన్నారు. సమావేశంలో జెడ్పి సిఇఓ కె. ఎస్.ఎస్. సుబ్బారావు, డిపివో శ్రీనివాస్ విశ్వనాథ్, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ సత్యనారాయణ, డిఐవో డా. నాగేశ్వరరావు

## ఏలూరు వెంకటాపురం పంచాయతీ 5డివిజన్ ఎంపీపీ స్కూల్లో పార్టీ పుస్తకాలు పంపిణీ చేసిన జనసేన నాయకులు రెడ్డప్ప నాయుడు



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 27 వెంకటాపురం పంచాయతీ 5 వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ బ్యాగ్ లు, లంచ్ బాక్స్ లు, ఉచిత పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రెడ్డి అప్పల నాయుడు గారు..ఏలూరు నియోజకవర్గం 5 వ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని ఈరోజు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు, తెలుగుదేశం పార్టీ ఎస్.సి.సెల్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు హాజరయ్యారు..ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ పాఠశాల ప్రారంభ సమయంలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగ్ లు,లంచ్ బాక్స్ లు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని, భగవంతుడు ఇచ్చిన దానిలో పేదవారికి చేతనైన సాయం అందించాలని అన్నారు.. అంకిత భావంతో ఆశయంతో చేసే సేవలు ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపుతాయని రెడ్డి అప్పల నాయుడు వెల్లడించారు.. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి గారు ఎంతో ఉత్సాహంతో పనిచేస్తున్నారని,ఇదే ఉత్సాహాన్ని మరింత ముందుకు తీసుకెళ్లి అనేక రకాల సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు..గత ప్రభుత్వంలో ఎన్నో అవకతవకలు జరిగాయని,ఆ రాక్షసుడి పాలన ఎంతో భయంకరంగా ఉందని తేటతెల్లం అయ్యిందన్నారు.. ఈ స్కూల్ లో ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తానని,చదువుకునే స్కూల్ ఒక దేవాలయం అని, ఇక్కడి నుండే విద్యార్థిని విద్యార్థులు భావితరాల పౌరులుగా తయారవుతారన్నారు.. రానున్న రోజుల్లో ఈ స్కూలుకు మరింత అభివృద్ధి జరిగేలా చూస్తామని స్కూల్ యాజమాన్యానికి ఆయన భరోసా ఇచ్చారు..ఈ కార్యక్రమంలో జనసేన క్లస్టర్ ఇంచార్జీ రెడ్డి గౌరీ శంకర్, నాయకులు వేముల బాలు,లావేటి రమణ,రావాడ లక్ష్మణరావు, జనసేన రవి, బలరాం తెలుగుదేశం పార్టీ మాజీ వార్డు మెంబర్ బాలరాజు, టిడిపి నాయకులు మన్యం కృష్ణ,పరసా రాంబాబు,రాయవరపు బుల్లెబ్బాయ్, మావూరి గంగాధర్ రావు,గంపా విఠల్,పరసా ప్రసాద్ వివిధ హోదాల్లో ఉన్న జనసేన తెలుగుదేశం పార్టీల నాయకులు,కార్యకర్తలు,జన సైనికులు పాల్గొన్నారు..



## శ్రీ వెంకటేశ్వర స్వామి వారిహుండీలులెక్కింపు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జూన్ 27 ద్వారకా తిరుమల ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీలు గురువారం ఉదయం ప్రమోద మండపంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ లెక్కింపు జరిపారు. ఈ హుండీల లెక్కింపు ద్వారా స్వామి వారికి గడచిన 24 రోజులకు గాను రూ.2,71,10,244/- రూపాయల ఆదాయం వచ్చింది. అలానే భక్తుల కానుకల రూపేణ 276 గ్రాముల బంగారం , 6కేజీల 837 గ్రాముల వెండి మరియు పాత రూ 500 (24నోట్లు), రూ 1000 ( 5 నోట్లు ), 2000 (6 నోట్లు ) పలు దేశాల విదేశీ కరెన్సీ సైతం లభించినట్లు, ఈ హుండీల లెక్కింపులో ఆలయ సిబ్బంది అధికారులు,అర్చకులు పాల్గొన్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ వేంద్ర త్రినాథరావు తెలిపారు



## ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కర్నూలు జిల్లా కురవ సంఘం నాయకులు

జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు : శ్రీశైలం ఎమ్మెల్యే బుద్ధా రాజశేఖర్ రెడ్డిని గురువారం సున్నిపెంటలో కలిసిన కర్నూలు జిల్లా కురువ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కే . రంగస్వామి జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపాడు ధనుంజయ, సహాయ కార్యదర్శి కే.దేవేంద్ర శాలువా బొకేతో సన్మానించారు. కురువల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి వివరిస్తూ మీరు మా కురువ కులస్తులను ఆదుకొని అండగా ఉండాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మీకు ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురండి సమస్య పరిష్కరిస్తా మీకు అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా కురవ సంఘం నాయకులు అల్లూరు వెంకటేష్ ,పెద్దపాడు పుల్లన్న పెద్దదేవులాపురం, శివప్రసాద్ ,వేల్పనూరు శివ వాదాల నాగశేషులు తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలకు విరుద్ధంగా బుక్స్ అమ్ముతున్న ఏకాశీల స్కూల్ నీ సీజ్ చేయాలి.

### ఏబీవీపీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు.

సతీష్ పల్లె జన సముద్రం న్యూస్ ప్రతినిధి హుజురాబాద్: ఏబీవీపీ హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్ముతూ విద్యను వ్యాపారం చేస్తున్న ఏకాశీల స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని, అలాగే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మూసాల విష్ణు ఆధ్వర్యంలో పాఠశాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సదర్భంగా కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో లాభార్జనే ధ్యేయంగా విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన ఆరోపించారు. విద్యా సంవత్సరం ప్రారంభించినప్పటి నుంచి అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోకుండా మామ మాత్రమే వ్యవహరిస్తున్నారన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో విద్యను వ్యాపారం చేస్తున్నా అధికారులు స్పందించకపోవడం బాధాకరం అన్నారు. ఇకనైనా ప్రైవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి గోసుకుల అజయ్, నగర సంయుక్త కార్యదర్శి అరుణ్, నగర కార్యవర్గ సభ్యులు వరుణ్, శేషు, శ్రీచరణ్, శశాంక్, శివ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## దళిత బంధు ఆపిందే కౌశిక్ రెడ్డి. రెండవ విడత వెంటనే విడుదల చేయాలి

### కౌశిక్ రెడ్డిని హుజురాబాద్ లో తిరగనివ్వం..

సతీష్ పల్లె జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుజురాబాద్ జూన్ 27: దళిత బందు రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ దళిత బంధు రెండో విడత సాధన సమితి ఆధ్వర్యంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పాడి కౌశిక్ రెడ్డి కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా దళిత బంధు సాధన సమితి నాయకులు మాట్లాడుతూ%ౕ% దళిత బంధు రెండో విడత నిధులను విడుదల చేయడంలో ప్రస్తుత ఎమ్మెల్యే ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో తాత్సారం చేయడం వల్లే రెండో విడత నిధులు రాలేదని ఆరోపించారు. దళితుల ఓట్ల కోసమే అప్పటి అధికారులతో బలవంతంగా లాంగ్ లీవ్ పెట్టించి దళిత బంధును నిలిపివేశాడని ఆరోపించారు. కౌశిక్ రెడ్డి దళిత ద్రోహి అని పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డిని నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు. ప్రస్తుత ప్రభుత్వం అయినా దళిత బంధు రెండో విడత నిధులను మంజూరు చేయాలని వారు కోరారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగా వెళ్లి కేసీ క్యాంప్ లోని ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత బందు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం సభ్యులు కోలుగూరి సురేష్, మంద రాజేష్, కోలుగూరి నరేష్, రామంచ రాకేష్, అకినపెల్లి ఆకాష్, దసరాపు నాగరాజు, రక్షిత్, బిక్షపతి, అరుణా, సరిత, రీటా తదితర వందమందికి పైగా పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై లోకాయుక్త లో ఫిర్యాదు



పల్లె సతీష్ జన సముద్రం న్యూస్ కరీంనగర్. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీరాజ్ అధికారులపై హుజురాబాద్ పట్టణానికి చెందిన టేకుల శ్రావణ్ లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మండల పరిధిలో అక్రమంగా నిర్మిస్తున్నటువంటి పలు అక్రమ నిర్మాణాలపై జిల్లా మరియు మండల పంచాయతీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని ఈ విషయమై జిల్లా కలెక్టర్ మరియు ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేసి నప్ప టికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇట్టి విష యమై పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ గారికి కూడా ఫిర్యాదు చేసినప్పటికీ గడిచిన నాలుగు నెలలుగా పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ నోటీసుల పేరుతో కాలయాపన చేస్తున్నారు తప్ప ఎటువంటి ఫలితం లేదని సదురు అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవడం లేదనిఆవేదన వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్షం వహిస్తున్న జిల్లా పంచాయతీ అధికారులపై ఉన్నతాధికారులపై లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.




## సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి

జన్నారం మండల విలేకరి, జనసముద్రం న్యూస్ జూన్ 27వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జన్నారం ప్రభుత్వాసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ నారాయణ సూచించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో గురువారం జన్నారం మండలంలోని మురిమడుగు గ్రామంలో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు రావని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఎంఈఓ ఆఫీస్ లో డీఈవో ఇచ్చిన సర్కులర్ అందజేస్తున్న జర్నలిస్టులు

### వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్య అందించాలి.

### టిడబ్ల్యూజేఎఫ్ హుజరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు సౌడ మల్ల యోహన్

సతీష్ పల్లె జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఇల్లందకుంట:హుజరాబాద్ నియోజకవర్గం లోని వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారి పిల్లలందరికీ ప్రైవేట్ విద్యాసంస్థల్లో వంద శాతం ఫీజులో రాయితీ కల్పించాలని నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహన్ అన్నారు. జమ్మికుంట, ఇల్లందకుంట ఇన్చార్జి ఎంఈఓ కార్యాలయంలో డీఈవో జారీచేసిన సర్కులర్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు యోహన్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు చదువుతున్న జర్నలిస్టు పిల్లలను మానవతా దృక్పథంతో ఫీజు తీసుకోకుండా విద్యానందించాలని జిల్లా విద్యాధికారి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులతో పాటు వివిధ డివిజన్ లో ,మండల కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల విషయంపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పలు మండలాల ఎంఈఓ లకు ఆర్డర్ కాపీలను అందజేశారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వగా జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు వంద శాతం ఫీజులో రాయితీని మానవతా దృక్పథంతో కల్పించాలని డి ఈ ఓ సర్కులర్ జారీ



చేశారని అన్నారు.ఎటువంటి జీతభత్యాలు లేకుండా సమాజంలోని సమస్యలను అనునిత్యం ప్రభుత్వం చేరవేసే క్రమంలో జర్నలిస్టు ముందుంటారని, జర్నలిస్టుల పిల్లలపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ డివిజన్ అధ్యక్షుడు సౌడమల్ల యోహాన్ తో పాటు ఉపాధ్యక్షుడు ఏబుషి సంపత్ సహాయ కార్యదర్శి ఖాజా ఖాన్, దొడ్డ రాజేంద్రప్రసాద్, రవికృష్ణ రచ్చ, పెద్ది సంతోష్ పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోండి

జనసముద్రం ప్రతినిధి, జూన్ 27, మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని మాదారం -3 గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖి కార్యక్రమం ఎంపీడీవో పరికిపండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్న తల్లిదండ్రులు ఆలోచించాలని నేడు ప్రభుత్వ బడులలో కల్పిస్తున్న సౌకర్యాలు గురించి అవగాహన కల్పిస్తూ,ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థుల మానసిక ఒత్తిళ్ల గురించి వివరిస్తూ,వాటి వలన కలిగే అనర్థాలు తెలియజేయడం జరిగింది.అంతేకాకుండా ప్రభుత్వ బడులలో చదివిన విద్యార్థులు నేడు ఎన్నో రంగాలలో రాణిస్తున్నారని అన్నారు.తాను కూడా ప్రభుత్వ బడిలోనే చదువుకొని నేడు ఎంపీడీవో స్థాయికి చేరుకున్నానని,నేడు ఎంతో మంది తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ..అధిక ఫీజులు కట్టలేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, గ్రామస్తులు %ం% విద్యార్థుల తల్లిదండ్రులందరు మీ గ్రామాల్లో మీ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ బడులలోనే పిల్లలను చేర్పిస్తూ,ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేయాలని మీ పాఠశాల అభివృద్ధికి అన్ని వేళలా అన్ని విధాలా సహకారం అందిస్తానని అంతేకాకుండా ప్రభుత్వ బడులలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కూడా సమయపాలన పాటిస్తూ వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా పాఠశాలలను



తీర్చిదిద్దాలని సూచించారు.అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తూ మధ్యాహ్న భోజన పథక నియమాలను పాటించాలని, విద్యార్థులతో ముచ్చటిస్తూ వారికి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యాసాగర్, ఎంపిటిసిలు సూరం రవీందర్,రెబ్బెన యశోద, గ్రామస్తులు అంజి, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట రామాలయా రిజిస్ట్రేషన్ రద్దు పరచిన ఎండోమెంట్ శాఖ.

### ప్రజాభిప్రాయం మేరకే తిరిగి గంధంపల్లి రామాలయం రిజిస్ట్రేషన్

### ఊరు పేరు కనుమరుగైపోతుందని స్వభావంతో ఎండోమెంట్ శాఖకు వినతి పత్రం

జనసముద్రం న్యూస్ జూన్ 28 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీలో గంధంపల్లి హ్యాబిటేషన్ నందు ఉన్నరామాలయాన్ని కొత్తపేట రామాలయం గా నోటీసు జారీ చేయగా కొంతమంది గ్రామ పెద్దలు ఊరు పేరు కనుమరుగైపోతుందని స్వభావంతో కొత్తపేట రామాలయం అని నోటీసులు జారీ కావటం వల్ల తప్పుగా భావించి కచ్చితంగా గంధంపల్లిలో ఉన్న రామాలయాన్ని గంధంపల్లి నామకరణం కావాలని నిర్ణయించి ఊరు ప్రజల సంతకాల సేకరణ చేయడం జరిగింది . గత వారం పది రోజుల కిందట వచ్చిన కొత్తపేట రామాలయం రిజిస్ట్రేషన్ రద్దు పరచాలని గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు ఈ విషయాన్ని ఎండోమెంట్ శాఖకు తెలియజేసి వినతి పత్రం అందించడం జరిగింది. అందించిన వెంటనే దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు ఆ వినతి పత్రంమేరకు స్పందించిగంధంపల్లిలో ఉన్న రామాలయాన్ని సందర్శించి ఊరు పేరు మారవలనే స్వభావం మాది కాదని కొత్తపేట గ్రామపంచాయతీ నుండి కొంతమంది పెద్దల నిర్ణయం మేరకే ఆ నోటీసు జారీ చేయడం జరిగిందని ఇప్పుడు గంధంపల్లి పేరును మెన్షన్ చేయడంలో మాకు ఎలాంటి అభిప్రాయం లేదని గంధంపల్లి రామాలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు ప్రజల అభిప్రాయం మేరకు గుడిని రిజిస్ట్రేషన్ చేస్తామని ఎండోమెంట్ శాఖలో సెకండ్ ఆర్ఐ గా పని చేస్తున్న కవిత తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ శాఖ సెకండ్ ఆర్ఐ కవిత గంధంపల్లి గ్రామంలోని గ్రామ పెద్దలు రామయ్య చల్ల కృష్ణ రావూరి గోపి భూక్య ప్రవీణ్ పంతులు రావూరి శరత్ తమ్మిశెట్టి శ్రీను బొమ్మ కంటి రాంబాబు కొల్లిపాక రవి పాల్గొన్నారు




## నిబంధనలు పాటించని పాఠశాలలపై కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన బీసీ నాయకులు

దామరచర్ల మండలం.జూన్ 27.(జనసముద్రం న్యూస్):మిర్యాలగూడ పట్టణం మరియు మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రతి విద్యార్థికి అడ్మిషన్ ఫీజు పేరిట 3500 రూపాయలు,పాఠ్యపుస్తకాలు మరియు నోటు పుస్తకాలకు సుమారు 16 వేల రూపాయలు మరియు స్కూల్ ఫీజు సుమారు 40,000 నుంచి 50 వేల రూపాయల వరకు వసూలు చేస్తున్న కానీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని బీసీ విద్యార్థి సంఘం మరియు ఎంఆర్ పిఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది.ఇట్టి సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు ప్రకారం ప్రైవేటు పాఠశాల క్యాంపస్ లో పాఠ్యపుస్తకాలు అమ్మవద్దని చెప్పి నిబంధన ఉన్నప్పటికీ ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు పాఠశాల ఆవరణలోనే అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు,షూస్, యూనిఫామ్ అమ్ముతూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘి స్తున్నారని ఆరోపించారు.అంతేకాకుండా అనేక ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు పాత బస్సు లను తీసుకొచ్చి రంగులు వేసి ఫిట్నెస్ లేనప్పటికిని కొత్త బస్సులుగా నడుపుతూ విద్యార్థుల ప్రాణా లతో చెలగాటమాడుతున్నారని అన్నారు.తరగతుల వారీగా ప్రతి విద్యార్థికి ఎంత ఫీజు తీసుకుంటున్నారో అట్టి ఫీజు వివరాలను ప్రతి పాఠశాల నోటీస్ బోర్డులో ఉంచాల్సి ఉన్నప్పటికిని ఏ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం కూడా నోటీస్ బోర్డ్ పై సమాచారం



లేకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంభయ్య మాదిగ,బీసీ యువజన సంఘం దామరచర్ల మండలం అధ్యక్షులు ఎర్ర మాద కుమార్,కంభంపాటి నాగరాజు ,శ్రీకాంత్, బాబు ,సైదరాజు తదితరులు ఉన్నారు.



## సాయిబాబా దేవాలయంలో భక్తుల పూజలు

జన్నారం మండల విలేఖరి, జన సముద్రం న్యూస్, జూన్ 27జన్నారం పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా వారి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం కావడంతో ఆ దేవాలయంలోని శ్రీ షిరిడి సాయిబాబా వారి విగ్రహాన్ని వేద పండితులు అందంగా అలంకరించి విశేష పూజలు చేశారు. అలాగే పలు ప్రాంతాల నుండి భక్తులు, ప్రజలు తరలివచ్చి సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేయించారు. మధ్యాహ్నం దేవాలయం ఆవరణలో భక్తులకు దేవాలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దీంతో దేవాలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



## శిక్షణ తరగతులు జయప్రదం చేయాలి

### కె వి పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు.

జనసముద్రం ప్రతినిధి మునగాల సూర్యాపేట జిల్లా కేంద్రంలో జూన్ 30వ , జులై 1తేదీల్లో జరుగుతున్న కెవిపిఎస్ జిల్లా శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని .మునగాల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రం విడుదల చేస్తున్న కె.వి.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు. కార్యక్రమంలో వెంకన్న, శ్రీను పరశురాములు ,చిరంజీవి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు..

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం 28,జూన్,2024

# మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలింపు

## 14రోజులు రిమాండ్ విధించిన మాచర్ల కోర్టు జడ్జి



జనసముద్రంన్యూస్, జూన్ 27, పల్నాడు జిల్లా, మాచర్ల. ఈవిఎం ధ్వంసం లాంటి పలు కేసుల్లో నిందితుడైన మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించాలని,14రోజులు పాటు రిమాండ్ లో ఉంచాలని మాచర్ల కోర్టు జడ్జి బుధవారం రాత్రి తీర్పు ఇవ్వడం జరిగింది. ఇక పోలీసులు పీఆర్కే ని నెల్లూరు జైలు కి తరలించారు. ఇక పరారీలో ఉన్న రెండవ నిందితుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ



మెదక్ జిల్లా: జనసముద్రం న్యూస్ జూన్27 చిన్నశంకరంపేట మండల పరిధిలో దాతల సహాయంతో, హార్ట్ టూ హెల్ప్ H2H చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో గురువారం చిన్నశంకరంపేట మండల పరిధిలోని ధరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 37 మంది విద్యార్థినీ విద్యార్థులకు దాతల సహకారంతో ఒక్కొక్క విద్యార్థికి 7నోటుపుస్తకాలు చొప్పున అందచేయడం జరిగింది. ఈ విద్యాసంవత్సరం నుండి నోటుపుస్తకాలతో పాటూ వార్షిక పరీక్ష ఫీజులు,ఎగ్జాంపిజులు అందజేస్తామన్నారు.

ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు రమేష్ చౌదరి, నరేష్ కుమార్, శ్రీనివాస్,రఘు షా,జ్యోతి, సుభద్ర, పాల్గొన్నారు.


# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల పంపిణీ ప్రక్రియ చేపట్టాలి

## టి.జే.యు మండల అధ్యక్షులు శ్రీనివాస్ డిమాండ్



యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.27) జనసముద్రం న్యూస్ మోటకొండూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గురువారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మోటకొండూరు మండల కమిటీ అధ్యక్షులు గట్టికొప్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు పేరుకు మాత్రమే ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి పంపిణీకి నోచుకోకపోవడం చాలా బాధాకరం అన్నారు.ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వెంటనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తూ పంపిణికి శ్రీకారం చుట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ,జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు,జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి హుండీ ఆదాయం రూ.3.49 కోట్లు



యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.27)
జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట
శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి భక్తుల కానుక రూపంలో వచ్చిన 30 రోజుల హుండీ ఆదాయం గురువారం లెక్కించారు.అందులో నగదు రూ.3,49,47,177, మిశ్రమ బంగారం 166 గ్రాములు,మిశ్రమ వెండి 4 కిలోల 750 గ్రాములు వచ్చింది.అలాగే విదేశీ కరెన్సీ రూపంలో అమెరికా 1163 డాలర్లు,యూఏఈ 210, ఆస్ట్రేలియా 5,సింగపూర్ 40 డాలర్స్,నేపాల్ 400 తదితర దేశాల కరెన్సీ స్వామివారి ఖజానాకు ఆదాయం సమకూరిందనిఆలయ ఈవో భాస్కర్ రావు వెల్లడించారు.

# మండల విద్యా శాఖ అధికారులను బాధ్యతల నుండి తప్పిస్తూ ఉత్తర్వులు జారీ



జనసముద్రం న్యూస్
జమ్మికుంట (టౌన్)ప్రతినిధి: 27 జూన్
కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, హుజురాబాద్ తదితర మండలాల ఇన్ చార్జి ఎంఈఓ లను బాధ్యతల నుండి తప్పిస్తూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు డీఈఓ జనార్దన్ రావు ఈమేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

హుజురాబాద్ ఇన్ చార్జి ఎంఈఓ కె.వి.నరసింహారెడ్డి (జెడ్.పి.హెచ్.యస్. కనుకుగిద్ద) ని జమ్మికుంట ఇన్ చార్జి ఎంఈఓ విడపు శ్రీనివాస్ (జెడ్. పి. హెచ్. ఎస్. సిర్సపల్లి) లను బాధ్యతల నుండి తప్పిస్తూ.. మాతృ సంస్థ పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులుగా పంపించడం జరిగింది.

దీంతో కరీంనగర్ జిల్లాలోని ఆ ఇద్దరు ఇన్ చార్జి మండల విద్యా శాఖ అధికారులు 1.మియాపురం మధుసూదనాచారీ (జెడ్.పి.హెచ్.ఎస్.వేగురుపల్లి) మరియు 2.శ్రీనివాస్ రెడ్డిలకు మరింత పని భారం పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఉపాధ్యాయ సబండ వర్గాలలో, ఉపాధ్యాయ సంఘాల నాయకులలో చర్చనీయాంశంగా మారింది.

# పుల్గర్ చర్ల గ్రామం నుండి తెలుగు పండిత్ గ్రేడ్ -2 నుంచి గ్రేడ్-1 ప్రమోషన్

వనపర్తి జిల్లా జనసముద్రం న్యూస్ జూన్ 27. పుల్గర్ చర్ల గ్రామం వాసులకు తెలుగు పండిత్ గ్రేడ్ -2 నుంచి బి.జయంత్ రెడ్డి, పి.నరసింహా యాదవ్, బి.నిరంజన్ తెలుగు పండిత్ గ్రేడ్-1 ప్రమోషన్ పొందిన సందర్భంగా పండితులు ముగ్గురు కూడాను ఆనంద వ్యక్తం చేశారు, మా తెలుగు పండితలను ప్రభుత్వం గుర్తించినందుకు సంతోషంగా ఉంది అన్నారు, ఈ సందర్భంగా గ్రామస్తులు యువకులు, గ్రామపెద్దలు, అందరి కూడాను తెలుగు పండిత్ గ్రెడ్-1 ప్రమోషన్ పొందిన ముగ్గురు ముగ్గురికి అభినదలను తెలియజేశారు.

# గుడివాడలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు వెళుతున్నాం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

-ఓల్డ్ కంకిపాడు రోడ్డులో డ్రైనేజీ సిల్ట్ తొలగింపు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రాము.....
-ఇది ప్రారంభం మాత్రమే.... వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ప్రధాన మురుగు డ్రైన్లలో సిల్ట్ తొలగిస్తాం
-పంట కాలువలు....మురుగు డ్రైనేజీలలో కూడికతీత పనులకు అనుమతులు వచ్చాయి....





జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం.జూన్.27.
గుడివాడ కంకిపాడు రోడ్డులో రూ.7.88 లక్షల నిధులతో చేయనున్న డ్రైనేజీ సిల్ట్ తొలగింపు పనులను...పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు.

ఈ సందర్భంగా 19,20,23,24 వార్డుల పరిధిలో జరిగే సిల్ట్తొలగింపు పనుల వివరాలను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. సాధ్యమైనంతవరకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా.... అభివృద్ధి పనులు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు.ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న డ్రైనేజీలో సిల్ట్ తొలగించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న.... ఎమ్మెల్యే రాముకు స్థానికులు ధన్యవాదాలు తెలుపుతూ.... నోట్ పుస్తకాలు అందజేసి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధి పనులు ముందుకు వెళ్లడంలో ప్రజలు తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.గడిచిన ఐదేళ్లుగా గుడివాడను మురికి కూపంలా తయారు చేశారని.... గుడివాడలోని ప్రధాన డ్రైన్లలో సిల్ట్ తొలగింపు పనులకు అనుమతులు వచ్చాయని ఎమ్మెల్యే రాము తెలియచేశారు. గుడివాడ మరియు చుట్టుపక్కల గ్రామాల్లో రోడ్లు బాగు చేసేందుకు.... ప్రతిపాదనలు పంపామని త్వరలో అనుమతులు వస్తాయన్నారు.

గుడివాడ చుట్టుపక్కల 23 గ్రామాల పరిధిలో ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించేందుకు నూతన ఫిల్టర్ బెడ్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే రాము తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో మొదటి ప్రాధాన్యతగా పట్టణంలోని మురుగు డ్రైన్లలో సిల్ట్ తొలగింపు పనులు.... మరియు పంట కాలువలు, మురిగు నీటి డ్రైన్లలో పూడిక తీత పనులకు అనుమతులు వచ్చాయని ఎమ్మెల్యే రాము చెప్పారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొడాలి రామరాజు, గుడివాడ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు దారం నరసింహారావు, మాజీ కౌన్సిలర్లు నేరసు చింతయ్య, వసంతవాడ దుర్గారావు, పొట్లూరి కృష్ణారావు, టిడిపి నాయకులు అల్లాడ శ్రీనివాస్, ముల్లపూడి రమేష్ చౌదరి, పంచుమర్తి శ్రీనివాస్, సూరిబాబు, యార్లగడ్డ సుధారాణి, పోలాసి ఉమయ్య, మజ్జాడ నాగరాజు, రామిదేని వేణుబాబు, కొడాలి రాజా, డేవిడ్, రెడ్డప్పారావు,స్థానిక పెద్దలు దండమూడి సీతారామస్వామి, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు,బిజెపినాయకులుసురే లక్ష్మీనారాయణ గాంధీ, అంగడాల సతీష్, మున్సిపల్ డి ఈ ప్రవీణ్, మున్సిపల్ అధికారులు మరియు ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# గురుకుల టీచర్ అభ్యర్థుల బాధలు ప్రభుత్వానికి కనిపించక పోవడం బాధాకరం

## బి ఆర్ ఎస్ వి నియోజక వర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ



జనసముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :27 ప్రజా ప్రభుత్వానికి గురుకుల టీచర్ పోస్టుల అభ్యర్థుల బాధలు కనిపించకపోవడం బాధాకరం.

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందుకు భిన్నంగా వ్యవహరించడం వల్ల ఒకే అభ్యర్థికి ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలు రావడం జరిగింది.

ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, పోస్టులు బ్యాక్లాగ్ అవ్వకుండా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారంపోస్టులుభర్తీచేసి,అభ్యర్థులకు,నిరుద్యోగులకు న్యాయం చేయాలి

ప్రజా ప్రభుత్వానికి గురుకుల టీచర్ పోస్టుల అభ్యర్థుల బాధలు కనిపించకపోవడం బాధాకరం బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ......పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అత్యున్నత, నాణ్యమైన రెసిడెన్షియల్ తో కూడిన విద్యను పూర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో గురుకులాలు ఏర్పాటు చేసింది .అని ఆయన గుర్తు చేశారు.టీచర్ల కొరత లేకుండా చేసి, విద్యాప్రమాణాలు మరింత పెంచేందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో 9210 టీచర్ పోస్టుల భర్తీకి గత బిఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది .అని ఆయన తెలిపారు.మంత్రులు, అధికారులను కలిసి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, సీఎం ఇంటి ముందు మోకాళ్ళ మీద నిలబడి ఎన్నిసార్లు అభ్యర్థించినా అభ్యర్థుల మొర అలకించకపోవడం శోచనీయం అనిఆయనఅన్నారు.నిరుద్యోగులకు నష్టం జరగకుండా ఉండాలని, ఒక్క పోస్ట్ కూడా మిగిలిపోవద్దనే లక్ష్యంతో ఉన్నత హోదా పోస్టుల నుండి ప్రారంభించి కింది స్థాయి పోస్టుల వరకు ఫలితాలు వెల్లడించి భర్తీ చేయాలని నిర్ణయించింది, అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందుకు భిన్నంగా వ్యవహరించడం వల్ల ఒకే అభ్యర్థికి ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలు రావడం జరిగింది అని,దీనివల్ల దాదాపు 2500 పైగా టీచర్ పోస్టులుమిగిలిపోయి,అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితి వచ్చింది అని ఆయన అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, పోస్టులు బ్యాక్లాగ్ అవ్వకుండా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పోస్టులు భర్తీ చేసి, అభ్యర్థులకు, నిరుద్యోగులకు న్యాయం చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.

# జడ్పిటిసి శ్యామల, ఎంపీపీ కీర్తి లకుఘనంగా సత్కారం

-పాల్గొ న్నబీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్
-మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు





జనసముద్రం న్యూస్, కోహెడ జున్ 27: సిద్దిపేట జిల్లా పరిషత్ కార్యాలయంలో గురువారం రోజున కోహెడ మండల పరిషత్ అధ్యక్షురాలు కొక్కుల కీర్తి జెడ్పిటిసి నాగరాజు శ్యామల దేవిని ఘనంగా సత్కరించారు. సిద్దిపేటలోని జెడ్పీ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశం లో ఎంపీపీల జడ్పిటిసిల పదవి కాలం ముగిస్తున్న సందర్భంగా కోహెడ జెడ్పిటిసి నాగరాజు శ్యామల మధుసూదన్ రావు, కోహెడ మండల పరిషత్ అధ్యక్షురాలు కొక్కుల కీర్తి సురేష్ ను బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్న ప్రభాకర్, మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు లు ఘనంగా శాలువాతో సత్కరించారు.

కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ కోహెడ జెడ్పిటిసి నాగరాజు శ్యామల మధుసూదన్ రావు , మండల పరిషత్ అధ్యక్షురాలు కొక్కుల కీర్తి సురేష్లుమండలంలోనిప్రజలందరిగాఅందుబాటులో ఉంటూఅభివృద్ధిప్రథంలోనడిపించారనికొనియాడారు .మహిళలే అయినా పరిపాలనా దక్షతతో తమ పదవులకు న్యాయం చేకూర్చాలని వారు అభినందించారు. ప్రజా సంక్షేమ ము అభివృద్ధిలో ప్రభుత్వము ద్వారా వచ్చిన అన్ని సదుపాయములను ప్రజలకు దించడంలో ముందంజలో ఉన్నారని వారు కితాబునిచ్చారు. రాబోయే రోజుల్లో ఉన్నతమైన పదవులు పొందాలని అన్నారు. జెడ్పిటిసి నాగరాజు శ్యామల మధుసూదన్ రావు, బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పల్ల రాజేశ్వరరావు కొత్త ప్రభాకర్ రెడ్డి కలెక్టర్ మని చౌదరి జడ్పీ చైర్మన్ రోజా శర్మ వైస్ జెడ్పి చైర్మన్ రాజిరెడ్డి ప్రజా ప్రతినిధులు అధికారులు అందరూ పాల్గొన్నారు.

# ఇద్దరు జిల్లా అధికారులను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

జనసముద్రం : జూన్ 27
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )
పెద్దపెల్లి జిల్లా భూగర్భ జల శాఖ అధికారిగా పనిచేస్తున్న కే.రవి శంకర్, జిల్లా ఆడిట్ అధికారిగా పనిచేస్తున్న ఎం. సురేష్ బాబు లను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్,జిల్లా భూగర్భ జల అధికారి, జిల్లా ఆడిట్ అధికారులు ముందస్తు సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరు కావడం గమనించారు.

బయోమెట్రిక్ అటెండెన్స్, సంబంధిత కార్యాలయాల హాజరు రిజిస్టార్లను పరిశీలిస్తే గత 10 రోజులుగా ఎటువంటి సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరవుతున్నట్లు, విధుల నిర్వహణ పట్ల జిల్లా అధికారులు చూపుతున్న నిర్లక్ష్యం కారణంగా సదరు కార్యాలయాల్లో పని చేసే సిబ్బంది కూడా కార్యాలయాల వేళల్లో అందుబాటులో ఉండకుండా కలెక్టరేట్ ప్రాంగణంలో సంచరించడం కలెక్టర్ గమనించారు.

గతంలో వార్తా పత్రికలలో సంబంధిత శాఖలకు సంబంధించి వచ్చిన ప్రతికూల వార్తలు పరిశీలించి విధి నిర్వహణ మెరుగు పర్చుకోవాలని కలెక్టర్ పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్న అధికారులను క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేయాలని కలెక్టర్ నిర్ణయించారు.

అసిస్టెంట్ హైడ్రో జియాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న బి.ఉమాదేవికి జిల్లా భూగర్భ జిల్లా అధికారి ఛార్జ్ అప్పగించాలని, అదే విధంగా అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎన్.రవి బాబుకు జిల్లా ఆడిట్ అధికారి ఛార్జ్ అప్పజెప్పాలని ఆదేశించారు.

సంబంధిత జిల్లా అధికారులపై విచారణ పూర్తయ్యే వరకు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలులేదని జిల్లా కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# సిపిఎస్ విధానం రద్దు చేయాలి

**- ప్రతి పాఠశాలకు స్కావెంజర్ నియమించాలి**
**-ప్రమోషన్ల అనంతరం ఖాళీగా ఉన్న పోస్టులకు కౌన్సిలింగ్ నిర్వహించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి**
**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**





బోనకల్,ఖమ్మంజిల్లా,జనసముద్రంన్యూస్,జూన్27: మండలంలోని జానకిపురం, రావినూతల బోనకల్ ఉన్నతపాఠశాలలనుగురువారంనాడుసందర్శించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ...**

సిపిఎస్ విధానం రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి పాఠశాలకు స్కావెంజర్ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రమోషన్లు అనంతరం ఖాళీగా ఉన్న పోస్టులకు కౌన్సెలింగ్ నిర్వహించి, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.విద్యార్థులుఉద్దేశించిఆయనమాట్లాడుతూ... విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం విద్యా విధానం ద్వారా ఇంగ్లీషులో సంపూర్ణంగా మాట్లాడేందుకు కృషి చేయాలని, ఆ దిశగా అడుగులు వేయాలని విద్యార్థులలో చైతన్యం కలిగించడం జరిగింది. ప్రభుత్వవిద్యారంగంబలోపేతానికిఉపాధ్యాయులతో పాటు సమాజం కూడా బాధ్యత వహించాలని, ఆ దిశగా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆయన తెలియజేశారు.

పాఠశాలలో ఉన్న మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ పాల్గొనడం జరిగింది.

# ఆర్టీసీ విలీన ప్రక్రియ ముందుకు సాగేనా ?

## ఆర్టీసీ విలీన ప్రక్రియను వేగవంతం చేయాలి





జనసముద్రంన్యూస్,27 జూన్
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర సాధన నేపథ్యంలో 42 రోజులపాటు కొనసాగిన సకలజనుల సమ్మెలో ఆర్టీసీ కార్మికుల పాత్ర వెలకట్టలేనిది. అదే తరహాలో నిరవధిక సమ్మె చేసి స్వరాష్ట్ర పాలనకు బీజాలు వేసిన కార్మికుల పోరాటం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో లిఖించదగినది.

పక్క రాష్ట్రం (ఎ.పి) లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీని కూడా ప్రభుత్వంలోనే విలీనం చేయాలనే డిమాండ్ తో పాటు 25 డిమాండ్లను కార్మిక సంఘాలు ప్రభుత్వందృష్టికితీసుకువెళ్లింది.ఇందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించలేదు.

ఆర్టీసీని ప్రైవేట్ పరం చేసే ఆలోచన చేసి సమ్మెను అణిచివేసే ప్రయత్నం చేసింది అనేక పోరాటాల తో సమ్మె ముగిసింది ఈ మధ్యకాలంలో ప్రజల నుంచి ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత వెలువెత్తింది ఈ నష్టాన్ని కూడా పోర్చుకోవడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను మచ్చిక చేసుకునే ప్రయత్నం చేసింది కానీ వారి అభిమానాన్ని చూరగొన లేకపోయింది. కొంతకాలం తర్వాత ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను మొదలుపెట్టింది. అసెంబ్లీలో సైతం బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం తెలిపింది. అయితే ఆ ప్రక్రియ ముందుకు కొనసాగడం లేదు. పాత ప్రభుత్వంలో ఆర్టీసీ విలీన ప్రక్రియ 90 శాతం పూర్తిఅయినదనిఆర్టీసీకార్మికులుఅభిప్రాయపడుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కావస్తుందని, ఆర్టీసీ విలీన ప్రక్రియ ముందుకు సాగడం లేదని ఆర్టీసీ కార్మిక సంఘాలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం అనే అంశంలోప్రభుత్వంఒక్క అడుగు కూడా ముందుకు వేయడంలేదనిఆర్టీసీకార్మికవర్గాలు వాపోతున్నాయి. ఆర్టీసీ కార్మికుల చిరకాల వాంఛ అయినటువంటి విలీన ప్రక్రియను వేగవంతంగా ముందుకు సాగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు "డిమాండ్" చేస్తున్నాయి.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయాలంటూ హైకోర్టు ఆదేశాలు






జనసముద్రం న్యూస్
జమ్మికుంట (టౌన్)పతినిధి: జూన్ 27

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం పరిధి లో గల జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలలోని ఆయా గ్రామాలలో కొత్తగా పెళ్లయిన జంటలకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులు అందజేయాలంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

దీంతో స్పందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ రకంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసేదిశగా అడుగులు వేస్తోంది.

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చెబుతున్నట్లుగా ఈనెల 27 తర్వాత కళ్యాణ లక్ష్మి చెక్కులు చెల్లకుండా పోవని వాటికి ఆగస్టు వరకు చెల్లుబాటు ఉందని అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్ తెలిపారు.

ఇప్పటికే 71 మంది లబ్ధిదారుల చెక్కులు బ్యాంకులకు పంపించామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి చెక్కులు అందజేస్తామన్నారు.

ఈ వివరాలను నమోదు చేసుకున్న హైకోర్టు పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. విచారణను జూలై 15 కు వాయిదా వేసింది.

హుజురాబాద్ లో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్చెక్కులుపంపిణీచేయకుండాతననుఅడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం విధితమే. ఈ పిటిషన్ పై జస్టిస్ సూరేపల్లి నంద విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా అడ్వకేట్ జనరల్ వాదిస్తూ కేవలం రాజకీయం కోసమే ఈ పిటిషన్ వేశారని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ పై పూర్తి వివరాలు అందజేసేందుకు సమయం కావాలని కోరడంతో హైకోర్టు అందుకు అనుమతినిచ్చింది.

# బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి కటకటాలపాలు



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.27,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం వేములకొండ గ్రామానికి చెందిన వేముల నరేందర్ వయస్సు 43 తన వ్యక్తిగత అవసరాల కోసం స్థానిక కాంట్రాక్టర్లను ప్రభుత్వ ఉద్యోగులను మహిళలను టార్గెట్ చేస్తూ డబ్బులు వసూలు చేసుకుంటూ ఎస్సీ,ఎస్టీ కేసులు పెడతానని బెదిరింపులకు పాల్పడుతున్న నరేందర్ కటకటాల పాలయ్యాడు.వేముల నరేందర్ పై రాచకొండ పోలీసులు ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) యాక్ట్ కేసు నమోదు చేసి చర్లపల్లి జైలుకు తరలించినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.




# ఆరోగ్యకేంద్రం నిర్మాణ పనులను పరిశీలించిన జెడ్పీ సీఈఓ శోభారాణి



యాదాద్రి భువనగిరి జిల్లా
జూన్.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులను గురువారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి శోభారాణి పరిశీలించారు.భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశిస్తూ పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీ రాజ్ ఏఈ నర్సింహ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా



**- ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందిస్తా..**
**- ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 27జన సముద్రం న్యూస్: సూర్యాపేటజిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో ఇటీవలే అనారోగ్యంతో చనిపోయిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ కే సయ్యద్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సహాయాన్ని అందించారు మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఎప్పుడూ ఉంటుందని అన్నారు అలాగే మండల కేంద్రంలోని షేక్ లాల్ కుమారుడికి తలకు శస్త్ర చికిత్స జరిగింది

పరామర్శించి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలోజిల్లా కాంగ్రెస్ నాయకులు పెండెం రామ్మూర్తి,గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, పెద్ద బోయిన అజయ్, కొండ రాజు, అక్కినపల్లి రాములు,ఎండి అబ్దుల్, అక్కినపల్లి నరేష్, ఎస్కే హుస్సేన్, నారాయణదాసు వెంకన్న, అఫ్జల్, ఎండి జిలాని, వంశీ, కరీం, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేను కలిసి పరామర్శించిన చొప్పదండి కాంగ్రెస్ నాయకులు



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండికాంగ్రెస్ నాయకులు చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును పరామర్శించినారు. ఇటీవల మరణించిన సత్యం అన్న సతీమణి రూప దేవి చిత్రపటానికి పూలతో నివాళులర్పించడం జరిగింది.

రూపాదేవి మరణవార్త జీర్ణించుకోలేకపోతున్నామని మండల నాయకులు అన్నారు. విచారం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి బీసీ సంఘం మండల అధ్యక్షులు ఆకుల సురేష్ చాకుంటా తాజా మాజీ సర్పంచ్ శంకర్ సత్తు శ్రీను భూపాలపట్నం మాజీ సర్పంచి తోడేటి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు

# కల్వర్టు,సిసి రోడ్డు నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.27)
జనసముద్రం న్యూస్

అడ్డగూడూరు మండలం చౌళ్లరామారం గ్రామంలో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం & స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ నిధుల నుండి కల్వర్టు మరియు సిసి రోడ్డు నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రజాపరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,అడ్డగూడూరు జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య,ఎంపిపి దర్శనాల అంజయ్య,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

# సఫీల్గూడా రైల్వే గేట్ అండర్ పాస్ (ఎల్. హెచ్. ఎస్ ) పై

## అధికార్లతో కార్పొరేటర్ శ్రవణ్ చర్చలు .



మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 27: జి.హెచ్.ఎం.సి చీఫ్ ఇంజనీర్ దేవానంద్ కలిసి సఫిలగూడ రైల్వే గేట్ వద్ద లో ఎల్. హెచ్. ఎస్ (కార్లు, ఆటోలు, అంబులెన్సులు పోవడానికి దారి లేక టన్నెల్ ) సంబందించిన ఫై ల్ తీయించి చర్చించడం జరిగింది.

దీనికి సంబందించిన అన్ విల్లింగ్నెస్ సర్టిఫికెట్ జారీ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉండగా, సచివాలయం లో ఎం.ఏ. యూ. డి ప్రిన్సిపాల్ సెక్రటరీ దానాకుషోర్ గారి పెషి లో సంబంధిత అధికారులని కలడం జరిగింది.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సఫీల్ గూడా, వాజపేయి నగర్ ఎల్. హెచ్. ఎస్, ఆర్. యూ. బి పనులను నిధుల లేమి వల్ల చేయలెమని, కేంద్ర ప్రభుత్వం చేస్తే మాకు అభ్యంతరం లేదని లెటర్ ఇవ్వడం జరిగింది.

ఈ విషయాన్ని మల్కాజ్గిరి పార్లిమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram